Visakha Samacharam
MINI FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 270 విశాఖపట్నం, 13 ఆగస్టు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## మన ప్రభుత్వాసుపత్రులు దేశంలోనే బెస్ట్‌గా ఉండాలి



**అమరావతి:** రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులను దేశంలోనే బెస్ట్ హాస్పిటల్స్‌గా తీర్చిదిద్దాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారుల్ని ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పలు కీలక సూచనలు చేశారు. "వైద్యారోగ్యశాఖలో ఉత్తమ విధానాలు అమలు చేయండి. టెలీ మెడిసిన్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించండి. గత ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రులను భ్రష్టు పట్టించింది. కిడ్నీ బాధితుల వివరాలు మండలాల వారీగా సేకరించండి. ప్రభుత్వాసుపత్రుల్లో పరిశుభ్రత తప్పనిసరి. రోగులకు శుభ్రమైన బెడ్‌షీట్లు అందించాలి. రాష్ట్రంలో ఎక్కడా డోలీ మోతలు కనిపించొద్దు. ఫీడర్ అంబులెన్స్‌ల ద్వారా రోగులను తరలించాలి. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి" అని సూచించారు.

## స్మైల్ ద్వారా యాచకులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో కొనసాగుతున్న "సపోర్టు ఫర్ మార్జినలైజ్డ్ ఇండివిజువల్స్ ఫర్ లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్" పథకం ద్వారా అట్టడుగు వర్గాల వారైన యాచకులకు మద్దతు తెలపాలని, ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. యాచక వృత్తిలో నిమగ్నమైన వ్యక్తుల సమగ్ర పునరావాసం కోసం అధికారులు కృషి చేయాలని సూచించారు. భిక్షాటనను నివారించడం అలాంటి వారిని గౌరవంగా, ఆత్మ విశ్వాసంతో స్రవంతి సమాజంలోకి తిరిగి చేర్చడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. సోమవారం సాయంత్రం వివిధ విభాగాల అధికారులతో తన ఛాంబర్లో కలెక్టర్ సమావేశమయ్యారు. స్మైల్ పథకం తాలూక ప్రయోజనాలు, తద్వారా చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. నగర పరిధిలోని యాచకులను గుర్తించాలని, వారిని పునరావస కేంద్రాలకు తరలించాలని

(మిగతా 2లో)

## వాదనలు వినకుండా బెయిల్ ఇవ్వలేం



ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రతివాదుల వాదనలు వినకుండా మధ్యంతర ఉపశమనం కల్పించలేమని న్యాయస్థానం తెలిపింది. ఈ కేసులో ప్రతివాదులుగా దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ ఉన్నాయి.

కవిత మధ్యంతర బెయిల్ అంశానికి సంబంధించి సీబీఐ, ఈడీకి అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. వెంటనే విచారణ చేపట్టాలని కవిత తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టును కోరారు. ఈ నెల 20న విచారణ జరుపుతామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం తెలిపింది.

## ఖైదీల క్షమాభిక్షపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం



ఏపీలోని వివిధ జైళ్లలో ఉన్న ఖైదీల స్థితిగతులపై రాష్ట్ర హోంమంత్రి అనిత స్పందించారు. రాష్ట్రంలోని జైళ్లలో పరిమితికి మించిన ఖైదీలు ఉన్నారని తెలిపారు.

రాజమండ్రి సెంట్రల్ జైలులోనే 1,250 మంది ఖైదీలు ఉన్నారని అనిత వెల్లడించారు. వారిలో 376 మంది గంజాయి కేసుల్లో నిందితులని వివరించారు. విశాఖ జైలులో వెయ్యి మందికి పైగా గంజాయి కేసు నిందితులు ఉన్నారని తెలిపారు.

రాష్ట్రంలోని కేంద్ర కారాగారాల్లో

(మిగతా 2లో)

## సుప్రీంను ఆశ్రయించిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్



ఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మనీ లాండరింగ్ కేసులో అరెస్టైన తనను విడుదల చేయాలని సోమవారం అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. ఎక్సైజ్ కేసులో సీబీఐ తనను అరెస్టు చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. తన అరెస్టు, రిమాండ్‌పై జూన్‌లో ఢిల్లీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పునకు ఇది వ్యతిరేకంగా ఉందని పిటిషన్‌లో వెల్లడించారు. దీనిపై అత్యవసర విచారణ జరపాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాది సుప్రీంను కోరగా తమకు మెయిల్ అభ్యర్థన పంపాలని భారత ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తెలిపారు.

మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ

(మిగతా 2లో)

## లంకెలపాలెం ఇసుక డిపోను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లంకెలపాలెం ఇసుక డిపోను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం అమల్లోకి తీసుకొచ్చిన నేపథ్యంలో డిపోలో ఇసుక నిల్వలు, విక్రయాలు, రవాణా స్థితిగతులను ఆయన పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రక్రియను అత్యంత పారదర్శంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుత ఇసుక నిల్వలు, ఇప్పటి వరకు ఎంత విక్రయం జరిగింది అనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో అక్కడ ఇసుక కోసం వచ్చిన పలువురితో కలెక్టర్ మాట్లాడారు. ఇసుక రవాణా, ధరలు,

(మిగతా 2లో)

## పారిశుధ్యాన్ని మెరుగుపరచండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి 8వ జోన్ లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ జోనల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జోన్ 8 లో బుచ్చి రాజుపాలెం, బాజీ జంక్షన్ తదితర ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించారు.

ఈ పర్యటనలో కమిషనర్ పలు ప్రాంతాలలో పారిశుధ్య పనులను గమనిస్తూ, నిత్యం వీధులను, కాలనీలను శుభ్రం చేసేటప్పుడు వచ్చే వ్యర్థాలను తరలించేందుకు వాహనాలను సమయానుకూలంగా వెంటనే ఏర్పాటు చేసుకొని తరలించాలని, తద్వారా డస్ట్ బిన్ ఫ్రీ వార్డులుగా నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేపట్టాలని, జోన్-8 పారిశుధ్య పనులను మరింత మెరుగుపరుచుటకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన కాలువలో వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుధ్య కార్మికునితో మాట్లాడుతూ రోజూ ఎన్ని గంటలు, ఏ ఏ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నావని ఆరా తీస్తూ, ఆరోగ్య పరిరక్షణకు చేతికి గ్లౌజులు వేసుకొని పారిశుధ్య పనులు చేపట్టాలని సూచిస్తూ.., అన్ని పారిశుధ్య విధులను అందరు పారిశుద్ధ కార్మికులకు కల్పించకుండా కేవలం ప్రధాన కాలువలను పరిశుభ్రపరుచుటకు పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకించి విధులు కేటాయించాలని తద్వారా నిత్యం కాలువలు వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంటాయని, అలాగే కాలువలలో నివాసితులు వ్యర్థాలు వేయకుండా వారికి అవగాహన చేపట్టే కార్యక్రమాలు నిర్వహించాలని జోనల్ కమిషనర్ హేమావతిని కమిషనర్ ఆదేశించారు.

అనంతరం ఫుట్ పాత్ పై ఆక్రమిత వ్యాపారాలను గమనించి వెంటనే తొలగించాలని,

(మిగతా 2లో)

## మాదకద్రవ్యాల దుర్వినియోగ రహిత సమాజమే లక్ష్యం



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మాదకద్రవ్యాల దుర్వినియోగ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చింతపల్లి ఎంపీడీవో సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల రహిత భారతదేశాన్ని రూపొందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన నశా ముక్త్ భారత్ ప్రచారంలో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు వివరించామన్నారు. సమాజంలో మాదకద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించాలని కోరారు.

(మిగతా 2లో)

## ఏపీలోని రైతుల అకౌంట్లలో డబ్బుల జమ



ఏపీలోని అన్నదాతలకు గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన బకాయిలను విడుదల చేయాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. రబీ సీజన్ లో ధాన్యం విక్రయించిన రైతులకు రూ.675 కోట్ల బకాయిలను వారి బ్యాంకు ఖాతాల్లో వేయబోతోంది. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వీటిని విడుదల చేస్తారు. అన్నదాతల మొత్తం బకాయి రూ.1675 కోట్లుగా ఉంది. గత నెలలో రూ.వెయ్యి కోట్లు విడుదల చేయగా, ప్రస్తుతం మిగతావాటిని విడుదల చేస్తారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అమలాపురంలో జరిగే ఓ కార్యక్రమంలో మంత్రి మనోహర్ రైతులకు చెక్కులను అందజేస్తారు.

**రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారు**

ఇటీవలే ఢిల్లీ పర్యటన జరిపిన మంత్రి మనోహర్ అక్కడినుంచే రైతుల బకాయిల్ని మొత్తం చెల్లించనున్నట్లు ప్రకటించారు. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఈరోజు అమలాపురంలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా తూర్పు గోదావరి జిల్లాల్లోనే రైతులకు అధిక మొత్తం లో బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో కార్యక్రమానికి అక్కడినుంచే శ్రీకారం చుడుతున్నారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, తమ ప్రభుత్వం మాత్రం రైతుల బకాయిలు మొత్తం చెల్లించాలనే నిర్ణయాన్ని తీసుకు న్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**బియ్యంతోపాటు నిత్యావసరాలు**

నిత్యావసరాల ధరలు కూడా రోజురోజుకు పెరుగుతుండటంతో రైతుబజార్లద్వారా నాణ్యమైన బియ్యం, కందిపప్పును సబ్సిడీపై అందిస్తున్నామని మంత్రి చెప్పారు. ఇంటింటికీ తిరుగుతున్న రేషన్ వాహనాల కొనుగోలులో గత

(మిగతా 2లో)

## ఎమ్మెల్సీ స్థానానికి రెండు నామినేషన్లు

### మూడు సెట్లు సమర్పించిన బొత్స సత్యనారాయణ, ఒక సెట్ అందజేసిన ఇండిపెండెంట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక సంస్థల కోటాలో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి ఆరో రోజు రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. సోమవారం మధ్యాహ్నం 1.45 గంటలకు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కలెక్టరేట్ కు చేరుకొని ఆర్వో కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కు మూడు సెట్లు నామినేషన్ పత్రాలు సమర్పించారు. బొత్స వెంట ఆయన సతీమణి ఝాన్సీ, అరకు ఎంపీ తనూజ రాణి, మాజీ మంత్రి బూడి ముత్యాల నాయుడు, విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి ఉన్నారు. నామినేషన్ దాఖలు చేసిన వెంటనే సంప్రదాయం ప్రకారం బొత్స సత్యనారాయణ ప్రమాణం చేశారు. అదే విధంగా షేక్ షఫీ ఉల్లా స్వతంత్ర అభ్యర్థిగా సోమవారం మధ్యాహ్నం

(మిగతా 2లో)

## ర్యాగింగ్ రహితంగా ఏయూను నిలపాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ర్యాగింగ్ రహితంగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నిలపాలని ఏయూ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎన్.విజయ్ మోహన్ అన్నారు. సోమవారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ర్యాగింగ్ రహిత క్యాంపస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ర్యాగింగ్ వలన యువత జీవితం నాశనం అవుతుందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడటం, ర్యాగింగ్‌ను ప్రోత్సహించడం సరికాదన్నారు. విద్యార్థుల మధ్య స్నేహభావం, సత్సంబంధాలు ఎంతో అవసరమన్నారు. ఏయూను ర్యాగింగ్ రహిత క్యాంపస్‌గా తీర్చిదిదద్దడం జరుగుతోందన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య ఎదురైనా వెంటనే విద్యార్థి వ్యవహారాల కార్యాలయానికి తెలియజేయాలన్నారు. నిరంతరం విద్యార్థులకు ఆచార్యులు, సిబ్బంది అవసరమైన సహకారాన్ని అందించడం జరుగుతోందన్నారు. ఈ సందర్భంగా ర్యాగింగ్‌కు దూరంగా ఉంటామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆచార్య విజయ్ మోహన్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిసకారాదని, ఆరోగ్యవంతమైన జీవనాన్ని కలిగి ఉండాలని సూచించారు. యువతరం విలువైన మానవ వనరులుగా, మేధో వనరులుగా నిలవాలన్నారు.

(మిగతా 2లో)

# అంబేద్కర్ శిల్పంపై జరిగిన దాడిని నిరసిస్తూ వైసీపీ కొవ్వొత్తుల ప్రదర్శన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆగస్టు 8వ తేదీ రాత్రి సామాజిక న్యాయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిల్పాన్ని కక్షపూరితంగా కూటమి ప్రభుత్వం కూల్చివేసేందుకు చేసిన కుట్రలో భాగం గానే నామఫలకంలోని అక్షరాలు తొలగింపుకు టిడిపి శ్రేణులు దాడిని ఖండిస్తూ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆదేశాల మేరకు, పట్టణ పార్టీ అధ్య క్షులు మందపాటి జానకిరామరాజు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా మలసాల రమణారావు పాల్గొని రామచంద్ర థియేటర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో 83 వ ఇంచార్జ్ జాజుల రమేష్, అనకాపల్లి నూకాంబిక అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ,రాష్ట్ర మాజీ గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, కలగా గున్నయ్య నాయుడు, సూర్య నారాయణ మూర్తి మాజీ దేవస్థానం చైర్మన్ కే యం నాయుడు, భోగ లింగేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు,84వ వార్డు ఇంచార్జ్ కోరుకొండ రాఘవ, దాడి నారాయణరావు,పలకా సత్యనారాయణ, గైపురి రాజు,అనకాపల్లి మండలం వైస్ ఎంపీపీ అయిత రాము,నడిశెట్టి మధు, యువజన విభాగ అధ్యక్షులు ఉగ్గిన అప్పారావు, వేగి త్రినాథ్, నూకంబిక అమ్మవారి మాజీ డైరెక్టర్ బుద్ధ రాజు, అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరకా సోము నాయుడు,బాధపు హరికృష్ణ,ఎంపీటీసీ కన్నారావు,అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దాడి కుమార్,గుండా గుప్తా, నీటిపల్లి లక్ష్మి,మరిపల్లి శోభ,దొడ్డి హరి, రామకృష్ణ,కొత్తూరు గ్రామ సర్పంచ్ సప్పరపు లక్ష్మి ప్రసన్న,కొట్నాల పద్మ,కళ్యాణ్, కోన ఉమా,నరేంద్ర, సకల సంతోష్, నాగరాజు,శివ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'యే సైన్స్ హై': కొత్త షింగిల్స్ అవగాహన మరియు నివారణ ప్రచారం కోసం జిఎస్‌కెతో భాగస్వామ్యం చేసుకున్న అమితాబ్ బచ్చన్ మరియు మనోజ్ పహ్వా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిఎస్‌కె నేడు షింగిల్స్ (సర్పి ) పట్ల అవగాహన మెరుగుపరిచేందుకు కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది, ఇందులో ప్రముఖ నటులు అమితాబ్ బచ్చన్ మరియు మనోజ్ పహ్వా కనిపించటం తో పాటుగా చికెన్‌పాక్స్ మరియు షింగిల్స్ (సర్పి ) మధ్య శాస్త్రీయ సంబంధాన్ని వివరిస్తున్నారు. ఈ ప్రచార చలనచిత్రాలు సర్పి గురించి మాట్లాడటానికి ఇద్దరు స్నేహితుల మధ్య రోజువారీ సంభాషణలను ఉపయోగించుకుంటాయి మరియు మధుమేహం ఉన్నవారిలో షింగిల్స్ పెరిగేందుకు ఉన్న అవకాశాలను సైతం చర్చిస్తాయి.

ఈ ప్రచారంపై మనోజ్ పహ్వా మాట్లాడుతూ, "నేను షింగిల్స్ బారిన పడేందుకు అవకాశమున్న వయస్సులో ఉన్నాను. జిఎస్‌కె యొక్క షింగిల్స్ అవగాహన ప్రచారాల ద్వారా నేను ఈ బాధాకరమైన వ్యాధి మరియు దాని సంబంధిత ప్రమాద కారకాల గురించి మరింత అర్థం చేసుకున్నాను. నేను అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొని ఉన్నాను. అంటు వ్యాధుల బారిన పడినప్పుడు చురుకైన మరియు సంతృప్తికరమైన జీవితాన్ని గడపడం ఎంత కష్టమో నాకు తెలుసు. షింగిల్స్‌కు కారణాలు మరియు నివారణ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఈ కార్యక్రమంలో భాగమైనందుకు నేనుగర్వపడుతున్నాను. 50 ఏళ్లు పైబడిన పెద్దలను షింగిల్స్ మరియు దాని నివారణ గురించి తమ వైద్యులతో మాట్లాడమని ప్రోత్సహిస్తున్నాను... "అని అన్నారు.

# జాతీయ బాక్సింగ్ లో చిప్పాడ విద్యార్థినికి కాంశ్య పతకం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** జాతీయ బాక్సింగ్ పోటీలలో ( సబ్ జూనియర్ విభాగం)భీమిలి మండలం చిప్పాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన కొసన ఆదిలక్ష్మి (8 వ తరగతి) కాంశ్య పతకం కైవసం చేసుకొంది.భరత్ బాక్సంగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆగష్టు 2నుండి 4 వరకు హర్యానా రాష్ట్రం రోహ్తక్ లో నిర్వహించిన 3వ జాతీయ బాక్సింగ్ పోటీల్లో (42కేజీ ల విభాగం) పాల్గొని కాంశ్య పతకం సాధించింది.అలాగే వచ్చే నెలలో నేపాల్ లో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు అర్హత సాధించింది. బాలిక తండ్రి గతించిపోవడం తో ఆమె తల్లి టి దుకాణం నడుపుతూ కుటుంబ పోషణ చేస్తున్నది, ఆదిలక్ష్మి నేపాల్ పోటీలకు హాజరు కావాలంటే 25 వేల రూపాయిల వ్యయం అవుతుందని, కావున దాతలు ఎవరైనా సహాయం చేయాలని బాలిక తల్లి కోరుతున్నది. ఈమె అక్క జ్యోత్స్న( ఇంటర్ సంవత్సరం) ప్రథమ కూడా జూనియర్ విభాగం లో పాల్గొని రజితం సాధించింది. ఈ సందర్భం గా పాఠశాల లో జరిగిన కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయిణి ఎంవిటి రత్నం,కోచ్ వాసుపల్లి ఆదినారాయణ, ఉపాధ్యాయులు రేఖ అప్పారావు, విజయ్ కుమార్,సుశీల్ కుమార్, రాజేశ్వరి, సత్యవతి, అనురాధ, త్రివేణి, మధురవాణి, సిబ్బంది తదితరులు అభినందించారు.

## పంచాంగం

మంగళవారం 13 -08-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
శ్రావణ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. నవమి తె. 05.26 |
| నక్షత్రం | : విశాఖ ఉ. 07.31 |
| వర్జ్యం | : ఉ. 11.46 ల 01.27 |

## శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి హుండీ ఆదాయం11,19,400/



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం పెదవాల్తేరు లో పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ కరక చెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో సోమవారం దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించగా 11,19,400/-హుండీ ఆదాయంగా సమకూరినట్లు ఆలయ ఈఓ కె.గాయత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ అధికారిణి ప్రసన్న లక్ష్మి మరియు ఆలయ సిబ్బంది మరియు అమ్మవారి సేవకులు పాల్గొన్నారు.

# కరాటే క్రీడాకారుని అభినందించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఈనెల 24, 25 తేదీల్లో కర్ణాటకలో జరుగు ఐదవ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్-24 పోటీలకు ఎంపికై హాజరవుతున్న అనకాపల్లి కి చెందిన నానే పల్లి సంతోష్ క్రీడాకారున్ని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ అభినందించి పోటీలలో విజయం సాధించి అనకాపల్లి కి పేరు తీసుకురావాలని అన్నారు. ఇప్పటివరకు అనకాపల్లి నుంచి ఎంతోమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొన్నారన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని కృషి చేస్తే ఏషియన్ గేమ్స్, ఒలింపిక్స్ స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. క్రీడల్లో విద్యార్థులు రాణించినట్లయితే ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శిలపరశెట్టి బాబి, కరాటే కోచ్ టి ఈశ్వరరావు, పాల్గొన్నారు.

# మచిలీపట్టణం పశు వైద్య శాలను అప్ గ్రేడ్ చెయ్యాలి

## ఆక్రమణలు తొలగించి "అన్వేషణ" భవనాన్ని మరమ్మతు చెయ్యాలి



స్థలమున్నా ఆపేందుకు చోటే కరువైన మొబైల్ పశు పశువైద్యశాల భారీ వహనం



నీటితో అసహ్యంగా మారిన కాంపౌండ్




**మచిలీపట్టణం, (ఆర్ఎన్ఐ):** ప్రభుత్వ పథకాలకు పేరు పెట్టటం 1980 ప్రాంతంలో కృష్టా జిల్లా కలెక్టర్ గా పని చేసిన మేజర్ ఎ వి ఎస్ రెడ్డి నామకరణం చేసిన "అన్వేషణ" పథకం ప్రప్రథమం అనిచెప్పాలి. ఈ పథకం పేరుతో ఆరోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రప్రభుత్వం అనేక పథకాలు నడిపింది.దానికి గుర్తుగా మచిలీపట్టణం లోని ప్రస్తుతం రైతు బజారు ప్రక్కన వున్న "అన్వేషణ " భవనం.అప్పట్లో అభవనం పట్టణానికే ప్రతిష్ట కొల్వేలా వుండేది. దానిలో క్రింద బాగా పశువైద్య శాల,పై భాగం ప్రముఖ స్వచ్చంద సంస్థ రోటరి క్లబ్ కి కేటాయించారు. గత దశాబ్దంన్నర క్రితం వరకు ఆ భవనం ప్రధాన రహదారి ప్రక్కన ప్రతిష్టత్మాకంగా ఉండేది. అయితే ప్రక్కనే రైతుబజార్ తెరవటం తో ఈ అన్వేషణ భవనం ముందు వీసమెత్తు కూడా సందులేకుండా ముందు కొందరు ఆక్రమించి వ్యాపారాలు చేస్తుండటంతో ఆ భవనం కన్పించకుండా పోయింది. సరైన సేవలు అందించలేకో ఏకారణమో గాని అప్పట్లో తరచూ జరిగే సమావేశాలు జరపటం మానేశారు. ఇక క్రిందభాగంలో మాత్రం అప్పటికంటే ప్రస్తుతం పశువులు, పెంపుడుకుక్కలు ఇతర జీవాలు పెరిగి పశువుల ఆసుపత్రిపైన విపరీతమైన పశువులకు వైద్య సేవలు పెరిగాయి.దీనికి తోడు మొబైల్ పశు వైద్యశాల కూడా చుట్టుప్రక్కల గ్రామాల్లో సేవలు అందిస్తోంది.అయితే దీనికి బయట రోడ్ మీద ఆక్రమణలు, లోపల విశాల ప్రాంగణం వున్నా కూడా అభివృద్ధికి నోచుకోక చెరువులా వుంది. ఇక అక్రమణలతో మూసుకుపోయిన ఆసుపత్రికి ఒక గేట్ మినహా అంతా మూసుకుపోయింది. మొబైల్ వాహనం లోనికి ఆ గేట్ లో నుండి వెళ్ళటం కష్టమైతే లోనికి వెళ్ళాక వర్షం నీటితో నిండిన ప్రాంగణంలో దాన్ని నిలపటం కష్టంగా వుంది.ఇక ఆసుపటి గేట్ నుండి లోనికి పశువులు, పెంపుడు జంతువులతో వర్షం నీటిలో రావాలంటే విపరీతమైన అసౌకర్యం కలుగుతోందని పెంపకందారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వైద్యసేవల్లో అంకితభావంతో చేస్తున్న వైద్యుడు డా. జె వి రమణయ్య ఇతర సిబ్బంది సేవలు ప్రశంసలు అందుకుంటున్నా లోనికి వెళ్లాలంటేనే కష్టంగా ఉందని వాపోతున్నారు.

కాగా 80 వ దశకంలో నిర్మించిన అన్వేషణ భవనం నిర్మించి 45 ఏళ్ళు కావస్తున్నప్పటికి అలనా పాస్లానా లేక సిద్ధిలావస్థకి చెరి పైనుండి స్లాబ్ పెచ్చులు ఊడి పడుతున్నాయని సిబ్బంది భయపడుతున్నారు.

వెంటనే సంభందిత అధికారులు చర్యలు తీసుకుని ఈ భవనానికి మరమ్మతులు చేసి, ఆక్రమణలు తొలగించి అన్వేషణకు పూర్వభవం తేవాలి. అలాగే పెరిగిన పశువుల ఇతర జీవాల సంఖ్య తో పాటు ఈ పశువుల ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేసి సూపర్ స్పెషలిటీ గా మార్చాలని,ప్రాంగణంలో నిలిచినా నీరు నిలవకుండా మెరకచేసి జిల్లా కేంద్ర పశు వైద్యశాలను ఒక సూపర్ స్పెషాలిటీ పశువైద్యశాలగా అప్ గ్రేడ్ చెయ్యాలని పట్టణ ప్రజలు, పశు పోషణ, జంతు పెంపకం దారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

### ఖైదీల క్షమాభిక్షపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం

డీఅడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని, మానసిక వైద్య నిపుణులను నియమిస్తామని అనిత చెప్పారు.

ఖైదీల క్షమాభిక్షపై చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి ఘటనలోనైనా నిందితులను వారం రోజుల్లోపే పట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.

### సుప్రీంను ఆశ్రయించిన దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ.. కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. ఎన్నికల అనంతరం ఆయన తిరిగి జైలుకు వెళ్లారు. కాగా ఈడీ అరెస్టు కేసులో సుప్రీం సీఎంకు జులై 12న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే ఇదే కేసులో సీబీఐ ఆయనను అరెస్టు చేయడంతో ప్రస్తుతం జైల్లోనే కొనసాగుతున్నారు.

ఇదే కేసులో మొదట అరెస్టయిన దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోదియాకు ఆగస్టు 9న సుప్రీం బెయిల్ మంజూరు చేసింది. కాగా రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్‌కు ఆరు నెలల కస్టడీ తర్వాత ఏప్రిల్‌లో అత్యున్నత న్యాయస్థానం బెయిల్ ఇచ్చింది.

### లంకెలపాలెం ఇసుక డిపోను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

విక్రయ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది సహకారం గురించి ఆరా తీశారు. ఆయన వెంట స్థానిక రెవెన్యూ అధికారులు, మైన్స్ విభాగం అధికారులు, సిబ్బంది ఉన్నారు.

### పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచండి

పాదచారుల కోసం ఫుట్ పాత్ లను అందుబాటులో ఉంచాలని, సీజనల్ వ్యాధులైన డెంగ్యు, మలేరియా, అతిసార వ్యాధులు ప్రబలకుండా, దోమలు వృద్ధి చెందకుండా యాంటీ లార్వెల్ ఆపరేషన్స్, నిర్మూలన చర్యలు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిత్యం నివాసిత ప్రాంతాల్లో చేపట్టాలని జోనల్ కమిషనర్ కు ఆదేశించారు.

బాజీ జంక్షన్ నివాసిత ప్రాంతంలో ప్రధాన రోడ్డు దగ్గర మరమ్మతు గురైన కాలువను సరిచేసి పునరుద్ధరించాలని, సమీపంలోనున్న అన్నా క్యాంటీన్ ను పరిశీలించి త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని పర్యవేక్షక ఇంజినీరు రామమోహనరావు కు కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారి డాక్టర్ కృష్ణంరాజు, ఏపీడి శ్రీరామ్, టిపిఓ తేజేశ్వరరావు, వార్డు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాల దుర్వినియోగ రహిత సమాజమే లక్ష్యం

విద్యార్థులు యుక్త వయసులో చెడు వ్యసనాలకు బానిస కావద్దని, చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఈ ఓ ఆర్ డి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపీలోని రైతుల అకౌంట్లలో డబ్బుల జమ

ప్రభుత్వం పెద్దమొత్తంలో అవినీతికి పాల్పడిందని, వీటి కొనుగోళ్లకు సంబంధించిన బకాయిల్ని ఇంతవరకు తిరిగి చెల్లించలేదన్నారు.

రేషన్ దుకాణాలద్వారా త్వరలోనే నూనెలు, ఉప్పు, గోధుమపండి, చక్కెర లాంటి ఇతర నిత్యావసరాలను కూడా అందించాలనే నిర్ణయాన్ని తీసుకున్నామని, త్వరలోనే వీటిని అమలు చేయబోతున్నట్లు మనోహర్ పేర్కొన్నారు. పౌరసరఫరాలశాఖ ద్వారా గత ప్రభుత్వం రూ.40వేల కోట్ల అప్పులు చేసిందని, రుణాలు తెచ్చినప్పటికీ రైతులకు బకాయిలు మాత్రం చెల్లించలేదంటూ మంత్రి ధ్వజమెత్తారు.

### ఎమ్మెల్సీ స్థానానికి రెండు నామినేషన్లు

1.00 గంటకు తన మద్దతుదారులతో కలిసి వచ్చి ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఒక సెట్ పత్రాలను ఆర్వోకి అందజేశారు.

### ర్యాగింగ్ రహితంగా ఏయూను నిలపాలి

విద్యార్థులతో మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆచార్య పాల్ డగ్లస్, ఆచార్య ఎన్.ఎం యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

### స్మైల్ ద్వారా యాచకులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి

ఆదేశించారు. వారిని ఆయా ప్రాంతాల్లోని సచివాలయాలకు అనుసంధానం చేయాలని సూచించారు. వారిలో మానసిక స్థైర్యాన్ని నింపి మార్పు తీసుకురావాలని, వారి స్వగ్రామాలకు పంపించాలని చెప్పారు. జిల్లాలో గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థ ద్వారా యాచకులకు మరిన్ని సేవలందించాలని సూచించారు.

సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, సీపీవో శ్రీనివాసరావు, డిజేబుల్డ్ ఏడీ మాధవి, యూసీడీ పీడీ ఫణిరాం, డీఎం%డ%హెచ్వో జగదీశ్వరరావు, డీపీవో శ్రీనివాసరావు, ఇతర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ లో ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ వర్క్ షాప్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక డైట్ అటానమస్ కళాశాలలో పది రోజులుగా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం లో ఎ. పి. ఎస్.ఎస్.డి.సి ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు వర్క్ షాప్ జరిగింది. కార్యక్రమంలో ట్రైనర్ సి. హెచ్.సంతోష్ విద్యార్థులకు సర్క్యూట్ బోర్డు తయారి విధానాన్ని దాని ఆవశ్యకతను వివరించారు. కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ కళాశాలలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, మెలుకువలు నేర్చుకుంటారని. ఉపాధ్యాయులు విద్యార్థులకు నూతన టెక్నాలజీ ఎప్పటికప్పుడు బోదిస్తూ పెంపొందిస్తూ ఉంటారని తెలిపారు.

ఈ. సి. ఈ విభాగాధిపతి డాక్టర్ పి. పూర్ణ ప్రియ మాట్లాడుతూ విద్యార్థులకు సర్క్యూట్ బోర్డు తయారి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గా శ్యామ్ ప్రసాద్,డిప్యూటీ యెచ్. ఒ. డి బి. టి అర్చన,అసిస్టెంట్ ప్రొఫెసర్. సునీల్, పి.అమృత,డీన్ అకడమిక్ ఈశ్వరరావు, ప్రోజెక్ట్ ఇంజినీర్ బి. శేషగిరి రావు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితునికి సహాయం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమునిపట్నం మండలం మజ్జివలస గ్రామం ఎస్సీ కాలనీ లో గత ఐదు రోజుల కిందట జరిగిన అగ్ని ప్రమాదం లో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి గ్రామస్తులు సహాయం అందజేశారు. సోమవారం జరిగిన కార్యక్రమం లో పేద కుటుంబానికి చెందిన బోనిల త్రినాద్ కుటుంబానికి నిత్యావసర సరుకులు, వస్త్రాలు, నగదును గ్రామస్తులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నీలాపు సూర్యనారాయణ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరగా ఇల్లు వచ్చేలా కృషి చేస్తామని బాధితునికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కోలనీ పెద్దలు బోనిల చంద్రరావు,మరియు పందిరి కన్నారావు, మద్ది సూరెడ్డి, డొకరఎర్రిబాబు,వసంత వీర్రాజు,అల్తి గురయ్య, పిన్నింటి రామారావు, రౌతు గోవింద్ (బుజ్జి) ఐనాడ గిరిధర్, జి .రాజు, బల్లశ్రీను,జి .కృష్ణ, పోతన అప్పలరాజు , జి .అప్పడు ,మద్దిల క్రిష్ణ, రౌతురాజు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 13-08-2024


## భూమి కొలతలు

భూమి యొక్క కొలతలు, భూ క్రయవిక్రయాలు నందు సాధారణముగా వినియోగించే రెవెన్యూ శాఖ పదాలు వివరణ :

1) ఒక ఎకరాకు = 40 గుంటలు
2) ఒక ఎకరాకు = 4840 ఎస్వైడి
3) ఒక ఎకరాకు = 43,560 ఎస్ఎఫ్టి
4) ఒక ఎకరాకు = 10 కుంచాలు
5) ఒక గుంటకు = 121 ఎస్వైడి
6) ఒక గుంటకు = 1089 ఎస్ఎఫ్టి
7) ఒక స్క్వయర్ యార్డ్ కు 3 ఎక్స్ 3 = 09 చదరపు ఫీట్లు
8) 121 ఎక్స్ 09 = 1089 ఎస్ఎఫ్టి
9) 4840 Syd x 09 = 43,560 Sft
10) ఒక సెంట్ కు = 48.4 ఎస్ఎవైడి
11) ఒక సెంట్ కు = 435.6 ఎస్ఎఫ్టి

**గ్రామ కంఠం** : గ్రామంలో నివసించేందుంకు కేటాయించిన భూమిని గ్రామ కంఠం అంటారు. ఇది గ్రామానికి చెందిన ఉమ్మడి స్థలం. ఇందులో ప్రభుత్వ సమావేశాలు, సభలు కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. గ్రామ కంఠం భూ వివరాలు పంచాయతీ రికార్డుల్లో ఉంటాయి.

**అసైన్డ్‌భూమి:** భూమిలేని నిరుపేదలు సాగు చేసుకునేందుకు, ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన భూమి. దీనిని వారసత్వ సంపదగా అనుభవించాల్సిందే తప్ప ఇతరులకు అమ్మడం, బదలాయించడం కుదరదు.

**ఆయకట్టు** : ఒక నీటి వనరు కింద సాగయ్యే భూమి మొత్తం విస్తీర్ణాన్ని ఆయకట్టు అంటారు.

**బంజరు భూమి (బంచరామి)** : గ్రామం, మండల పరిధిలో ఖాళీగా ఉండి ప్రజావసరాల కోసం ప్రభుత్వం నిర్దేశించిన భూమి. దీనిని రెవెన్యూ రికార్డుల్లో ప్రత్యేక గుర్తులతో సూచిస్తారు.

**అగ్రహారం** : పూర్వకాలంలో బ్రాహ్మణులకు శిస్తు లేకుండా తక్కువ శిస్తుతో ఇనాంగా ఇచ్చిన గ్రామం లేదా అందులోని కొంత భాగాన్ని అగ్రహారం అంటారు.

**దేవళ్ ఇనాం** : దేవాలయ ఇనాం భూమి. దేవాలయాల నిర్వహణ కోసం పూజారుల పేరునగానీ, దేవాలయం పేరున కేటాయించిన భూమి.

**అడంగల్ (పహాణీ)** : గ్రామంలోని సాగు భూముల వివరాలు నమోదు చేసే రిజిస్టర్‌ను అడంగల్ (పహాణీ) అంటారు. ఆంధ్ర ప్రాంతంలో అడంగల్ అనీ, తెలంగాణలో పహాణీ అని పిలుస్తారు. భూమికి సంబంధించి చరిత్ర మొత్తం ఇందులో ఉంటుంది. భూముల కొనుగోలు, అమ్మకాలు, సాగు చేస్తున్న పంట వివరాలు ఎప్పటికపుడు ఇందులో నమోదు చేస్తారు.

**తరి:** సాగు భూమి

**ఖుష్కీ:** మెట్ట ప్రాంతం

**గెట్టు:** పొలం హద్దు

**కౌల్దార్:** భూమిని కౌలుకు తీసకునేవాడు

**కమతం:** భూమి విస్తీర్ణం

**ఇలాకా:** ప్రాంతం

**ఇనాం:** సేవలను గుర్తించి ప్రభుత్వం ఇచ్చే భూమి

**బాలోతా ఇనాం:** భూమిలేని నిరుపేద దళితులకు ప్రభుత్వం ఇచ్చే భూమి

**సర్ఫేఖాస్:** నిజాం నవాబు సొంత భూమి

**సీలింగ్:** భూ గరిష్ఠ పరిమితి

**సర్వే నంబర్:** భూముల గుర్తింపు కోసం కేటాయించేది

**నక్షా:** భూముల వివరాలు తెలిపే చిత్రపటం

**కబ్జాదార్:** భూమిని తన ఆధీనంలో ఉంచుకుని అనుభవించే వ్యక్తి

**ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ)** : భూ స్వరూపాన్ని తెలియజేసే ధ్రువీకరణ పత్రం. 32 ఏళ్లలోపు ఓ సర్వే నంబర్ భూమికి జరిగిన లావాదేవీలను తెలియజేసే దాన్ని ఈసీ అంటారు.

**ఫీల్డ్ మెజర్‌మెంట్ (ఎఫ్ఎంబీ) బుక్:** దీన్నే ఎఫ్ఎంబీ టిపన్ అని కూడా అంటారు. గ్రామ రెవెన్యూ రికార్డుల్లో ఎఫ్ఎంబీ ఒక భాగం. ఇందులో గ్రామంలోని అన్ని సర్వే నంబర్లు, పట్టాలు, కొలతలు ఉంటాయి.

**బందోబస్తు:** వ్యవసాయ భూములను సర్వే చేసి వర్గీకరణ చేయడాన్ని బందోబస్తు అంటారు.

**బీ మెమోలి:** ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని సాగు చేసుకుంటున్న వ్యక్తి శిస్తు, జరిమానా చెల్లించాలని ఆదేశించే నోటీస్‌ను బీ మెమో అంటారు.

**పోరంబోకు:** భూములపై సర్వే చేసే నాటికి సేద్యానికి పనికిరాకుండా ఉన్న భూములు. ఇది కూడా ప్రభుత్వ భూమే.

**ఫైసల్ పట్టీ:** బదిలీ రిజిస్టర్

**చౌఫస్లా:** ఒక రెవెన్యూ గ్రామంలో ఒక రైతుకు ఉన్న వేర్వేరు సర్వేనంబర్ల భూముల పన్ను ముదింపు రికార్డు.

**డైగ్లాట్:** తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో ముద్రించిన శాశ్వత ఏ-రిజిస్టర్.

**విరాసత్/ఫౌతి:** భూ యజమాని చనిపోయిన తర్వాత అతడి వారసులకు భూమి హక్కులు కల్పించడం.

**కాస్తు:** సాగు చేయడం

**మింజుములే:** మొత్తం భూమి.

**మార్ట్‌గేజ్:** రుణం కోసం భూమిని కుదవపెట్టడం.

**మోకా:** క్షేత్రస్థాయి పరిశీలన(స్పాట్‌ఇన్‌స్పెక్షన్).

**పట్టాదారు పాస్ పుస్తకం:** రైతుకు ఉన్న భూమి హక్కులను తెలియజేసే పుస్తకం.

**విరాసత్/ఫౌతి:** భూ యజమాని చనిపోయిన తర్వాత అతడి వారసులకు భూమి హక్కులు కల్పించడం.

**పట్టాదారు పాస్ పుస్తకం:** రైతుకు ఉన్న భూమి హక్కులను తెలియజేసే పుస్తకం.

**టైటిల్ డీడ్:** భూ హక్కు దస్తావేజు, దీనిపై ఆర్డీవో సంతకం ఉంటుంది.

**ఆర్వోఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్):** భూమి యాజమాన్య హక్కుల రిజిస్టర్.

**ఆర్ఎస్సార్:** రీ సెటిల్‌మెంట్ రిజిస్టర్ లేదా శాశ్వత ఏ రిజిస్టర్.

**పర్మినెంట్ రిజిస్టర్:** సర్వే నంబర్ల వారీగా భూమి శిస్తులను నిర్ణయించే రిజిస్టర్. సేత్వార్ స్థానంలో దీన్ని ప్రవేశపెట్టారు.

**సేత్వార్:** రెవెన్యూ గ్రామాల వారీగా మొదటి సారి చేసిన భూమి సర్వే వివరాలు, పట్టాదారుల వివరాలు తెలిపే రిజిస్టర్. ఇది 1953 దాకా అమలులో ఉంది. తర్వాత ఖాస్రా పహాణీ అందుబాటులోకి వచ్చింది.

**సాదాబైనామా:** భూ క్రయ విక్రయాలకు సంబంధించి తెల్లకాగితంపై రాసుకొనే ఒప్పంద పత్రం.

### వారం రోజులు ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో ఉచిత భోజనాలు పంపిణీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జనప్రియ అధినేత వేణుగోపాల్, ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో దూర ప్రాంతాల నుండి వస్తున్న పేషంట్ల సహాయకులకు, గర్భిణీ స్త్రీలకు వారం రోజులు వరుసగా ఉచిత భోజనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ, నిత్యం అన్నదానాలు నిర్వహిస్తున్న వివేకానంద సంస్థ వారిని అభినందిస్తూ, గోషా హాస్పిటల్ లో భోజనాలకు దాతలు ముందుకు వచ్చి, సహాయాన్ని అందించాలని, వివేకానంద సంస్థ వారికి తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. వివేకానంద సంస్థ వారు ఈ సందర్భంగా వేణుగోపాల్‌కి అభినందనలు తెలియ జేశారు, అలాగే ఎవరైనా దాతలు ముందుకు వచ్చి భోజనాల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలని సంస్థ అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ప్రకటన నెం. eT-SrDME-WAT-288-2024

పని పేరు: వాల్తేరు డివిజన్‌లో 2 సంవత్సరాల కాలంనకు BOBRN వ్యాగన్లు 300 నెంబర్లు రిహాబిలిటేషన్.

పని విలువ సుమారు: ₹ 25,49,60,058/-, బయానా: ₹ 14,24,800/-. పని పూర్తి చేయు కాలం: 02 (రెండు) సంవత్సరములు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయము: 03.09.2024న 1500 గంటలకు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజుల ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీరు, వాల్తేరు

PR-414/P/24-25





## ఆయన లక్ష్యం అంతరిక్షం..!

(భారత అంతరిక్ష పరిశోధన పితామహుడు విక్రం సారాభాయి జయంతి)
12.08.1919



విక్రం సారాభాయి అంతరిక్షంపైనే సదా ఆయన కనుదోయి.. ఆకసంలో ఎగరాలి నిత్యం మువ్వన్నెల జెండా.. అదే ఆయన జీవితకాలపు అజెండా..!

పుట్టింది సంపన్న కుటుంబమే.. అయినా ఖాందాన్లో చెక్కుచెదరని స్వరాజ్య కాంక్ష.. గాంధీ..నెహ్రూలు ఆ ఇంట వచ్చిపోయే అతిథులు.. మహనీయుల మాటలే విక్రంభాయి జీవిత పాఠాలు.. భౌతికశాస్త్రం లోతుపాతులు కంఠోపాఠాలు..!

కేంబ్రిడ్జిలో విద్యకి ప్రపంచయుద్ధం కారణంగా పడినా బ్రేకు.. మళ్ళీ కొనసాగించి సాధించలేదా డాక్టరేటు.. ఎక్కడైనా భౌతిక శాస్త్రమే సారాభాయ్ ఫేవరేటు..!

ఆయనలోని కళాపిపాస చేసింది కళాకారిణి మృణాళినిని జీవిత సహచరిగా కూతురు తల్లి బాటలో.. కొడుకు తన మార్గంలో అలా అయింది వారిల్లు కళానిలయం.. ఆపై పరిశోధనాలయం..!

సివి రామన్ శిష్యరికంలో.. హెూమీ బాబా సాహచర్యంలో అంతరిక్ష పితామహునిగా విక్రం భాయి గమనం ఎన్నో అవార్డులు బహుమానం.. విజయాలే కొలమానం..!

శాస్త్రవిజ్ఞానం మానవాళి ప్రయోజనాల కోసమేనని నమ్మి ఆ క్రమంలోనే సాగించి శోధన.. విజయాల సాధన.. సారాభాయి జీవితంలో పరిశోధనలే సదా అలా అంతరిక్షమే అయింది ఆ మహాశాస్త్రవేత్తకు ఫిదా..!

(సురేష్..9948546286)

## జగద్గురు బోధనలతో జగమే మారింది

(ఎక్కిరాల జయంతి)11.08.1926



గుంటూరులో పుట్టిన ఎక్కిరాల జీవితం గుడుగుడు గుంచం అంటూ సాగిపోలేదు.. సంస్కృత.. ఆంగ్ల..తెలుగు బాషల మధింపులా.. అలా అలా ప్రపంచం అంతా విస్తరించి జగద్గురువుగా ఆయన ఖ్యాతి.. పుట్టిన గడ్డకు ఇంకా ఇంకా విఖ్యాతి .!

మొదట గుంటూరు హిందూ కళాశాలలో.. పిదప ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ వృత్తి.. రాయడమే ప్రవృత్తి.. మధ్యమధ్యలో సందేహాల నివృత్తి.. జీవితమే విజయాల ఇతివృత్తి!

చేస్తూనే పాండితీ సాధన పాండురంగ మహత్యంపై పరిశోధనతో డాక్టరేట్.. ఎక్కిరాల రచనా లీల రాసలీల.. ఆయన పాండితీప్రాభవం గోదావైభవం.. మేధస్సుకు మచ్చుతునక పురుషమేధం.. జయదేవుని గీతగోవిందం మాస్టారి కలం నుండి జాలువారి అయింది పీయూష లహరి.. సర్వజనరంజకం ఆయన పాండితీ విరి..!

భారతీయ సనాతన ధర్మానికి ఐరోపాలో ప్రచారం.. ఎక్కిరాల విశ్వసంచారం.. వరల్డ్ టీచర్స్ ట్రస్ట్ ఆవిర్భావం ఆయన యద్భావం.. అక్కడితో ఆగని మాస్టారి దృష్టి జెనీవాలో మొరియా విశ్వవిద్యాలయం సృష్టి.. తత్వ..వైద్యాశాస్త్రాల సమగ్ర సమన్వయానికి అనువైన వేదిక.. జగత్తులో మరో విద్యావేడుక..!

హెూమియో వైద్యమే భారత ఆర్థిక స్థితిని చక్కదిద్దే చికిత్సని నమ్మి.. ఊరూరా వైద్యశాలలు.. అవే ఎక్కిరాల వారి ప్రయోగశాలలు.. హెూమియో సారస్వతంపై ఆంగ్లంలో రచన.. ఇంగ్లీషు దొరలకూ అది ప్రవచన..!

భగవద్గీతపై ఎక్కిరాల రచన శంఖారావం.. అద్వైతానికి అపురూప భాష్యం పూర్తిగా చదవగలిగితే అదో అపురూప భాగ్యం..!

సురేష్..9948546286

# ప్రతిభకు ప్రోత్సాహం అభినందనీయం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు రంగాలకు సంబంధించి 39 మంది. ప్రతిభావంతులను గుర్తించి వారికి పురస్కారాలు అందజేయడం అభినందనీయమని. గ్రేటర్ మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ అన్నారు. ఇక్కడ పౌర గ్రంథాలయంలో ప్రతిభ క్రీడా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పలువురికి అతిథులు చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దాడి సత్యనారాయణ మాట్లాడుతూ అవార్డు స్వీకరించిన ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో మరింతగా సేవలు అందించాలని ఆకాంక్షించారు. గౌరవ అతిథిగా హాజరైన సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ. పురస్కారాలు అనేవి బాధ్యతను మరింతగా పెంచుతాయన్నారు. విభిన్న రంగాల్లో ప్రతిభ ను ప్రదర్శించడం ఎన్నో సేవా కార్యక్రమాలు అందించడం ప్రశంసనీయమన్నారు. తమ చేతుల మీదుగా పురస్కారాలు అందజేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గత రెండు దశాబ్దాలకుపైగా క్రమమం తప్పకుండా పురస్కారాలు అందిస్తున్న నిర్వాహకుడు అడవిరాజును అతిదులు ప్రశంసించారు. లక్ష్మీ స్వరూప వ్యాఖ్యానం చేసిన సభలలో చెన్నా తిరుమలరావు, సన్ మూర్తి, భాస్కభట్ల సత్య ప్రసాద్ శర్మ, నాంచారయ్య, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ యుజిడి కార్మికులకు కొత్త వేతనాలు ఇవ్వాలి

### జీవీఎంసీ కమిషనర్ కు సిటు వినతి పత్రం




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవో ఎంఎస్ నెంబర్: 36 ప్రకారం యుజిడి కార్మికులకు కొత్త వేతనాలు అమలు కొరకు ఫైలును వెంటనే క్లియర్ చేయాలని తదితర డిమాండ్ చేస్తూ జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం జీవీఎంసీ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి మాట్లాడుతూ, యూజీడీ కార్మికులకు జీవో ఎంఎస్. నెంబర్: 36 ప్రకారం మార్చి నెల నుండి వేతనాలు పెరగాల్సి ఉందన్నారు. జీవీఎంసీ సూపరిండెంట్ ఇంజనీర్ జీవో ప్రకారం జీతాలు ఫైలు పెట్టడం జరిగిందన్నారు. గత జీవీఎంసీ కమిషనర్ ట్రాన్సుర్ అయిన కారణంగా తంబ్ వేయని కారణంగా పెరిగిన జీతాలు అందని పరిస్థితి ప్రస్తుతం ఏర్పడిందన్నారు. ఇప్పటికే చాలా ఆలస్యమైందని, కాబట్టి వెంటనే కలుగచేసుకొని ఫైల్ ను క్లియర్ చేసి ఫస్ట్ తారీకుకు కొత్త వేతనాలు ఏరియర్స్ తో పాటు చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని ప్రస్తుత జీవీఎంసీ కమిషనర్ సత్య కుమార్ కు వినతి పత్రం ద్వారా వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు టి. నూకరాజు, కార్యదర్శి ఉరికూటి రాజు, కోశాధికారి ఎం.సూరీడు యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మరోసారి చిరుత కలకలం

తిరుమల పరిసరాల్లో మరోసారి చిరుత కలకలం రేపింద. గతంలో కాలి నడక మార్గంలో చిరుత సంచారం..ఒక బాలికను హతమార్చటం సంచలనంగా మారింది. ఆ తరువాత కలినడక మార్గంలోనూ ఆంక్షలు అమలు చేసారు. ప్రత్యేకంగా బోన్లు ఏర్పాటు చేసి పట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి చిరుత సంచారం గుర్తించారు. దీంతో అటవీ శాఖ అధికారులు రంగంలోకి దిగారు. భక్తుల భద్రతలో భాగంగా టీటీడీ తాజాగా ఆంక్షలు విధించింది.

**చిరుత సంచారం**

తిరుమల మొదటి ఘాట్‌రోడ్డులో చిరుత సంచారం కలకలం రేపింది. ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో మొదటి ఘాట్‌రోడ్డులోని 55, 56 మలుపు సమీపంలో చిరుత రోడ్డు దాటి అడవిలోకి వెళ్లింది. ఈ విషయాన్ని వాహనచోదకులు గుర్తించారు. వెంటనే వారు టీటీడీ భద్రతా సిబ్బందికి సమాచారం ఇచ్చారు. శేషాచలం అడవిలో చిరుతల సంచారం అధికంగా ఉంది. దీంతో అవి తరచూ ఘాట్‌రోడ్లలో కనిపిస్తున్నాయి. వెంటనే అటవీ శాఖ అధికారులతో టీటీడీ సంప్రదింపులు జరిపింది. చిరుతను పట్టుకొనేందుకు చర్యలు ప్రారంభించారు.

**టీటీడీ ఆంక్షలు**

ఇక, సెప్టెంబర్ నెలలో చిరుతల సంచారం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని అటవీ శాఖ అధికారులు హెచ్చరించారు. వన్యమృగాల సంచారం పెరుగుతుందని అప్రమత్తం చేసారు. దీంతో, అటవీ శాఖ అధికారుల సూచనలతో టీటీడీ తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీ వరకు తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలపైన ఆంక్షలు విధించింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ద్విచక్ర వాహనాలను అనుమతించాలని టీటీడీ నిర్ణయించింది. ఈ మేరకు భక్తులకు సమాచారం ఇచ్చింది.

**సమయ పాలన**

ఇక, భక్తులు తమ ఎస్ఎస్‌డి టోకెన్‌లు మరియు ఎస్ఇడి టికెట్లపై కేటాయించిన సమయం కంటే చాలా ముందుగా దర్శనానికి రావడంతో, వారు చాలా గంటలు వేచి ఉండవలసి వస్తోందని తాజాగా ఈవో పేర్కొ న్నారు. టిటిడి గత కొన్ని రోజులగా భక్తుల టోకెన్లు లేదా టికెట్లపై పేర్కొన్న విధంగా వారికి కేటాయించిన సమయంలో మాత్రమే దర్శన క్యూ లైన్లలోకి ప్రవేశించడానికి అనుమతిస్తోందన్నారు. కానీ, ఇప్పటికీ చాలా మంది భక్తులు ముందుగానే తిరుమలకు వచ్చి ఆరుబయట వేచి ఉండి ఇబ్బందులు పడుతున్నారన్నారు. భక్తులు ఎక్కువసేపు వేచి ఉండకుండా సమయపాలన పాటించాలని టీటీడీ ఈవో విజ్ఞప్తి చేశారు.

# జివిఎంసీ సెంట్రల్ పార్కులో 14న "జెండా ఊంచా రహే హమారా"

### 25వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రజలలో దేశభక్తి, ఐక్యత పెంపొందించే విధంగా ఈనెల 14న నిర్వహిస్తున్న"జెండా ఊంఛా రహే హమారా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్టూడెంట్స్ యునైటెడ్ నెట్‌వర్క్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. విశాఖ డాబా గార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య దినోత్సవానికి ముందుగా ఈ నెల 14న ఎల్‌ఐసి సమీపంలో ఉన్న ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా ఉన్న జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వేదికగా 10 వేల మంది విద్యార్థులతో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ చేపడుతున్న "జెండా ఊంఛా రహే హమారా" 25వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి పురస్కరించుకుని ఆగస్టు 2న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల వేదికగా జెండా ఉంఛా రహే హమారా కార్యక్రమాన్ని ప్రారంభించామని ఈ నెల 31న పాడేరులో ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

వీజేఎఫ్ మాజీ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, విద్యార్థులలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందిస్తూ స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ చేపడుతున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు యువత, విశాఖ ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ, విశాఖ ఖ్యాతిని పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, జీవీఎంసీ సెంట్రల్ పార్క్ చుట్టూ విద్యార్థులతో త్రివర్ణ పతాక ర్యాలీ ఉంటుందని, ఈ కార్యక్రమంలో విశాఖ ప్రజలంతా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ క్రియాశీలక కార్యవర్గ సభ్యులు గొల్ల ప్రదీప్ రాజు, కర్రి నరేష్, ఇషాక్ మొహమ్మద్, కొయ్య రామకృష్ణ, పివికె కుమార్, శివ దలై, తమ్మన విజయ్, శ్రీకాంత్, రామాయణం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మిగతా వివరాలకు డోర్ నెంబర్: 1-07-11/2, ఉషా నీలకంఠం రెసిడెన్సీ. ఫ్లాట్ నెం. 157, 2వ అంతస్తు, సెక్టార్ & సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ దగ్గర, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530014. 8248760360 ఇ-మెయిల్ studentsuntednetwork@gmall.com చిరునామాలో సంప్రదించాలని కోరారు.

# ఏ పండు తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారు ?



బొప్పాయి, పుచ్చకాయలలో బీటా క్రిప్టోక్సాంథిన్ గుణాలు ఎక్కువగా వుంటాయి. ఇవి లంగ్ క్యాన్సర్ దరిచేరకుండా కాపాడతాయి. బొప్పాయిలోని పపెయిన్ ఎంజైమ్ జీర్ణశక్తికి సహకరిస్తుంది. అజీర్తితో బాధపడేవారికి బొప్పాయి దివ్యౌషధం. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఏ ఉంటాయి. దానిమ్మ మెదడులో వాపును తగ్గించడంతో పాటు అల్జీమర్స్ ను నియంత్రిస్తుంది. విటమిన్ సి, కె కాకుండా రకరకాల పోషకాలతో నిండిన దానిమ్మ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. గుండె ఆరోగ్యం పదిలంగా ఉండాలంటే.. ద్రాక్ష పండ్లను తీసుకోవాలి. ద్రాక్ష, లిచీ పండ్లలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే పాలిపినాల్స్ అధికంగా ఉంటాయి. క్యాన్సర్ వంటి వ్యాధులను అరికట్టడంలో పాలిఫినాల్స్ ఉపయోగపడతాయి. బ్రెస్ట్ క్యాన్సర్‌కు చెక్ పెట్టాలంటే లిచీ పండ్లు తింటూ ఉండాలి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ యాక్టివిటీ ఎక్కువగా ఉంటుంది. తక్కువ ధరకే దొరికే ఒక కప్పు జామపండు ముక్కల్లో లభించే విటమిన్ సి రోజువారీ అవసరాని కంటే ఐదు రెట్లు ఎక్కువ వుంటుంది. వీటిని తరచుగా తీసుకుంటూ ఉండాలి. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి, క్యాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, ఐరన్, ఫోలిక్‌యాసిడ్ వంటివి మెండుగా ఉన్నాయి. జీర్ణశక్తిని పెంపొందించే ఫైబర్ ఇందులో పుష్కలంగా ఉంటుంది. విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు తినే మహిళల్లో చర్మంపై ముడతలు వచ్చే అవకాశాలు మిగతా వారి కంటే తక్కువగా ఉంటాయి. బ్యాక్టీరియాను ఎదుర్కొనే శక్తి కూడా కమలా పండ్ల నుంచి లభిస్తుంది. ఏడాది పొడవునా దొరికే అరటి పండు తీసుకుంటే శరీరానికి కావాల్సిన శక్తి, సహజ చక్కెరలు తక్షణం శరీరానికి అందుతాయి. అరటిపండులో పీచు పదార్థాల మోతాదు కూడా ఎక్కువగా వుంటుంది. రక్తపోటును తగ్గించే పొటాషియం అత్తి, అరటిపండ్లలో లభిస్తుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించగల పీచుపదార్థం యాపిల్స్‌లో ఎక్కువగా లభిస్తాయి. రోజుకు అవసరమైన పీచులో నలభై శాతం ఈ పండ్ల నుంచి లభిస్తుంది. పీచుపదార్థాలు ఎక్కువగా తినేవారిలో కొలెస్ట్రాల్ స్థాయి తక్కువగా ఉంటుంది. సంపూర్ణ ఆరోగ్యం కోసం.. ప్రకృతి సిద్ధంగా లభించే ఆహారపదార్థాలు ఎంచుకుంటే మంచిది. అలా ప్రకృతి ప్రసాదితమైనది నేరేడు. నోట్లో వేసుకోగానే ఇట్టే కరిగిపోయే ఈ పండు పోషకాల గని. అనారోగ్యాల నివారణి. విటమిన్లు, క్రోమియం నేరేడులో పుష్కలంగా ఉంటాయి.

# గసగసాలతో ఆరోగ్య ప్రయోజనాలు ...




తెల్లగా, చిన్నగా ఉండే గసగసాల్ని ఈ రోజుల్లో మనం వంటల్లో వాడుతున్నాంగానీ పూర్వం వాటిని మందుల తయారీలో వాడేవాళ్లు. మిగతా సుగంధ ద్రవ్యాలలాగే గసగసాలు కూడా చాలా ముఖ్యమైనవి. వాటితో కలిగే ప్రయోజనాలు తెలియక చాలా మంది మిగతా మసాలా ఐటెమ్స్ కొనుక్కుంటారు కానీ, గసగసాల్ని కొనేందుకు అంతగా ఇష్టపడరు. ఇప్పుడవి కొనకపోతే, కూర టేస్ట్ మారిపోతుందా అని అనుకుంటారు. ఐతే గసగసాలు కూరలకు ఎంతో టేస్ట్ ఇస్తాయి. కుర్మా లాంటి వాటిలో గసగసాల్ని వేయడం ద్వారా ప్రత్యేక రుచి, కమ్మదనం వస్తుంది. ఈ రోజుల్లో ప్రతీదీ పొడుల రూపంలో వచ్చేస్తున్నా, చిన్నగా ఉండే గసగసాలు మాత్రం పొడిలా కాకుండా అవి ఎలా ఉన్నాయో, అలాగే ప్యాకింగ్‌లో దొరుకుతున్నాయి. మరి గసగసాలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం.

కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా చేసే శక్తి గసగసాలకు ఉంది. వీటిలో ఉండే ఆక్సలేట్లు కాల్షియంను గ్రహించి, రాళ్లు ఏర్పడకుండా చేస్తాయి. మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. గసగసాల్లో ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువ. ఇది పేగులు బాగా కదిలేలా చేస్తుంది. తద్వారా మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. నిద్రకు మేలు. కొంతమందికి సరిగా నిద్ర పట్టదు. అలాంటి వారు గసగసాలు తీసుకోవాలి. రోజు పడుకునే ముందు వేడి పాలలో గసగసాల పేస్టును కొద్దిగా కలిపి తాగితే చాలు... చక్కటి నిద్ర వచ్చేస్తుంది. శ్వాస సమస్యలకు చెక్. గసగసాలు ఎక్స్పెక్టొరెంట్, సిమల్సేంట్ (నయం చేసే గుణాలు) గుణాలు కలిగి ఉన్నాయి. అందువల్ల ఇవి శ్వాస సంబంధిత సమస్యల్ని తగ్గిస్తాయి. దగ్గు, ఆస్తమా వంటివి తగ్గుతాయి. గుండె సమస్య ఉన్నవారు గసగసాలు లైట్‌గా ఫ్రై చేసి, షుగర్ కలిపి మార్నింగ్, ఈవెనింగ్ హాఫ్ స్పూన్ (అర చెంచాడు) తీసుకొంటే గుండె హాయిగా ఉంటుంది. గసగసాలు చలవ చేస్తాయి. శరీరంలో వేడి ఎక్కువగా ఉంటే గసగసాలు వాడొచ్చు. కడుపులో మంట, ఎసిడిటీ వున్న వారు గసగసాల్ని వాడితే పేగులలో అల్సర్లు, పుండ్ల వంటివి తగ్గుతాయి. గసగసాలతో ఈ ప్రయోజనాలు ఉన్నాయి కదా అని వీటిని మరీ ఎక్కువగా వాడటం మాత్రం మంచిది కాదు. గసగసాలు ఎక్కువగా తింటే, మగవాళ్లలో స్పెర్మ్ కౌంట్ తగ్గిపోతుంది. లైంగిక సామర్థ్యం దెబ్బతింటుంది.

# పచ్చి వెల్లుల్లి తింటే ఎన్ని లాభాలో!



వెల్లుల్లి దాదాపు ప్రతి వంటగదిలో కనిపిస్తుంది. ఇది వంటలకు మంచి రుచి, సువాసన ఇస్తుంది. వెల్లుల్లిలో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయి. ఆయుర్వేదంలో పురాతన కాలం నుంచి అనేక వ్యాధుల చికిత్సకు ఔషధంగా దీన్ని ఉపయోగిస్తున్నారు. వెల్లుల్లిలో అత్యంత శక్తివంతమైన అల్లిసిన్ అనే కాంపౌడ్ ఉంది. దీని కారణంగా, వెల్లుల్లిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. దీనిలో విటమిన్లు B1, B2, B3, B6, ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, ఫాస్పరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి వంటి పోషకాలెన్నో ఉంటాయి. వెల్లుల్లిని ఏ రూపంలోనైనా మన డైట్‌లో చేర్చుకుంటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే, పచ్చి వెల్లుల్లిని ఉదయం పూట తిని నీళ్లు తాగితే మరిన్ని ప్రయోజనాలు పొందవచ్చని అంటున్నారు. డిటాక్స్‌ప్రి వ్యవస్థాపకురాలు, హెూలిస్టిక్ డైటీషియన్ ప్రియాంషి భట్నాగర్ ఉదయాన్నే పచ్చి వెల్లుల్లిని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు మనకు వివరించారు.

**రక్తప్రసరణ మెరుగుపడుతుంది:** ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తిని, నీళ్లు తాగితే హైపర్‌టెన్షన్ లక్షణాలు తగ్గుతాయని ప్రియాంషి భట్నాగర్ అన్నారు. వెల్లుల్లిలోని పోషకాలు శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. వెల్లుల్లిని రోజూ తినడం వల్ల గుండెకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. శరీరం లోపల రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. ఇందులోని యాంటీ క్లాటింగ్ గుణాలే దీనికి కారణం. వెల్లుల్లి తింటే.. లివర్, మూత్రాశయం పనితీరు మెరుగుపడుతుంది. వెల్లుల్లిలోని సమ్మేళనాలు కాలేయంలోని విషపదార్థాలను బయటకు పంపుతాయి.

**అతిసారం నయం అవుతుంది :** డయేరియాతో బాధపడేవారు, ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి వెల్లుల్లి తింటే ఉపశమనం లభిస్తుంది. వెల్లుల్లి జీర్ణక్రియలో తోడ్పడుతుంది. పేగుల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వెల్లుల్లి నాడీ వ్యవస్థకు మంచిది. ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది :** బీజీబీజీ లైఫ్‌స్టైల్ కారణంగా, ఈ రోజుల్లో ఒత్తిడి పెరిగింది. వెల్లుల్లి మీ ఒత్తిడి స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. వెల్లుల్లిలో సల్ఫర్ కాంపౌడ్ అధిక మొత్తంలో ఉంటుంది. ఇది గ్లూటాతియోన్ స్థాయిలను పెంచుతుంది. ఈ యాంటీ ఆక్సిడెంట్ ఒత్తిడికి వ్యతిరేకంగా పనిచేస్తుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది :** పచ్చి వెల్లుల్లి గుండె సంబంధ వ్యాధులకు (CVD) మెరుగ్గా పనిచేస్తుందని NCBI నివేదిక వెల్లడించింది. చెడు కొలెస్ట్రాల్ (LDL-C), ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గించడంలో వెల్లుల్లి ప్రభావవంతంగా పనిచేస్తున్నట్లు కనుగొన్నారు. వెల్లుల్లిలో హ్యూమన్ 3-హైడ్రాక్సీ-3-మిథైల్‌గ్లుటరిల్-కోఎంజైమ్ A (HMG-CoA), స్క్వాలీన్ మోనో ఆక్సిజనేస్ వంటి అంశాలు ఉన్నాయి, ఇవి కొలెస్ట్రాల్‌ను నివారించడంలో సహాయపడతాయి.

**లివర్‌కు మంచిది :** లివర్ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, దాని పనితీరు మెరుగుపరచడానికి పచ్చి వెల్లుల్లి తినడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి లివర్ ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్ యాంటీ ఇన్ఫ్లమేషన్, యాంటీ వైరల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ ఇన్‌ఫెక్షన్ల బారిన పడకుండా, ఒకవేళ ఇన్‌ఫెక్షన్లు తలెత్తినా త్వరగా కోలుకోవటానికి తోడ్పడతాయి.

**బాడీ క్లీన్ అవుతుంది :** వెల్లుల్లిలో అధిక మొత్తంలో సల్ఫర్ సమ్మేళనాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇది శరీర భాగాలను లోపల నుంచి శుభ్రపరుస్తుంది. వెల్లుల్లి రక్తంలో సీసం స్థాయిని తగ్గిస్తుంది. పచ్చి వెల్లుల్లి తింటే శరీరంలో ఉంటే ఫ్రీ రాడికల్స్ తొలగుతాయి.

**ఎలా తినాలి?** ఎక్కువ ప్రయోజనాలు పొందడానికి, వెల్లుల్లిని పచ్చిగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. మీరు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి, నీళ్లు తాగండి.

# వాతావరణంలో మార్పులతో చర్మం పొడిబారటం వంటి సమస్యలు వేధిస్తున్నాయా?



వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉంటే ముఖంపై జిడ్డు పేరుకుపోతుంది. ఉదయం, సాయంత్రం నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకుంటే దీని నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని వల్ల జిడ్డుతో పాటు ముఖంపై పేరుకుపోయిన దుమ్ము, ధూళి కణాలు తొలగిపోతాయి. సీజన్ మారితే వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటాయి. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధు చుట్టుముట్టటంతో పాటు చర్మం పొడి బారడం, జుట్టు ఊడిపోవడం వంటి సమస్యలు వస్తాయి. దీంతో స్కిన్ పాడవుతుంది. జిడ్డు చర్మం కలిగినవారికి స్కిన్ మరింత ఆయిలీగా మారుతుంది. ఫలితంగా ముఖంపై మొటిమలు, మచ్చలు వంటివి వస్తాయి. చర్మం దురద పెట్టడం, పగలడం, ఇతర ఇన్‌ఫెక్షన్లు వంటి సమస్యలు కూడా వస్తుంటాయి. ఈ పరిస్థితి నుండి చర్మం, ముఖాలను రక్షించుకోవాలంటే కొన్ని చిట్కాలు తప్పక పాటించాలి.

వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉంటే ముఖంపై జిడ్డు పేరుకుపోతుంది. ఉదయం, సాయంత్రం నీటితో ముఖాన్నిశుభ్రం చేసుకుంటే దీని నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని వల్ల జిడ్డుతో పాటు ముఖంపై పేరుకుపోయిన దుమ్ము, ధూళి కణాలు తొలగిపోతాయి. గాఢత ఉన్న ఫేస్ క్రీములు వాడకపోవడం మంచిది. దీనికి బదులుగా ఫ్రెష్ టోనింగ్ రోజ్ వాటర్ వాడవచ్చు. వర్షాకాలంలో వచ్చే చర్మ సంబంధ సమస్యలకు రోజ్ వాటర్ చెక్ పెడుతుందని పలు అధ్యయనాల్లో కూడా తేలింది. చర్మాన్ని రోజంతా మాయిశ్చరైజింగ్‌గా ఉంచడం చాలా అవసరం. చర్మం సహజసిద్ధంగా మాయిశ్చరైజ్ కావాలంటే శరీరంలో తేమ శాతం అధికంగా ఉండాలి. మంచి నీటిని ఎక్కువగా తాగితే చర్మం మాయిశ్చరైజ్ గా తయారై ప్రకాశవంతంగా ఉంటుంది. శనగ పిండి కూడా జిడ్డును తొలగించడంలో సాయం చేస్తుంది. శనగ పిండితో ప్రతిరోజూ స్నానం చేసినా చర్మం తాజాగా ఉంటుంది. దీంతో పాటు మీ చర్మతత్వానికి తగినట్లుగా మాయిశ్చరైజర్‌ను ఎంపిక చేసుకోండి. దీనిని రెగ్యులర్‌గా అప్లై చేస్తే చర్మం పొడిబారకుండా ఉంటుంది. ప్రతిరోజు కనీసం రెండు సార్లు అయినా ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. సాధారణ సబ్బుతో కాకుండా ఫేష్‌వాష్‌తో శుభ్రం చేసుకోవటం మంచిది. ఉదయం లేవగానే, రాత్రి పడుకోబోయే ముందు ఫేష్‌వాష్ చేసుకుంటే ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. చర్మాన్ని రక్షించేందుకు ఫేస్ ప్యాక్స్ బాగా ఉపయోగపడతాయి. అరటి పండ్లు, బొప్పాయి, పుచ్చకాయ వంటి వాటిని మెత్తగా చేసి ముఖానికి అప్లై చేస్తే మంచి ఫలితం ఉంటుంది. తేనె, పసుపు, శనగపిండి కలిపిన ఫేస్ ప్యాక్ కూడా ముఖం తాజాగా ఉండేలా చేస్తుంది. వీటితో పాటుగా చర్మం ఆరోగ్యంగా ఉండటానికి ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. సాధ్యమైనంత వరకు జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండండి. తాజా పండ్లు, ఆకుకూరలు, కూరగాయలను ఆహారంలో చేర్చుకోవటం మంచిది. గ్రీన్ టీ, లెమన్ టీ వంటివి చర్మంలో ఉండే మృత కణాలను తొలగించడంలో సహాయపడతాయి.

# టమాటో ఐస్ క్రీమ్ ! ఎలా చేయాలి?




స్ట్రీట్ ఫుడ్ వెరైటీలు ప్రజలకు ఎంతగానో నచ్చుతాయి. తోపుడు బండ్లు, వీధి వ్యాపారుల వద్ద లభించే ఒక్క ఐటమ్ ని ఒక్కొక్కరు ఒక్కో రీతిలో తయారు చేస్తారు. అందుకే వాటి టేస్ట్ ఎక్కడి కక్కడ భిన్నంగా ఉంటాయి. అంతేకాదు.. కొత్త కొత్త వెరైటీ ఫుడ్స్ కనిపెట్టి కస్టమర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంటారు. ఓ వీధి వ్యాపారి ఎప్పుడూ చూడని వెరైటీ వంటకం తయారు చేస్తున్నాడు. వినడానికి విచిత్రంగా ఉన్నా, ఈ టమాటా ఐస్‌క్రీం చూసేందుకు మాత్రం అచ్చం అందరికీ ఇష్టమైన ఐస్ క్రీంలాగానే ఉంది. టమాటాతో ఐస్ క్రీమా అని అవాక్కవుతున్నారు. ?

ముందుగా తరిగిన టమాటాను మధ్యలో పెట్టి.. అతను దాని చుట్టూ కారామెల్ సాస్ పోస్తాడు. ఆ తరువాత తరిగిన టమాటా పైన పాలు పోసి, అన్ని పదార్థాలను బాగా కలిపేశాడు. ఆ మిశ్రమానంత బాగా కలిపి మంచి క్రీమ్‌లా తయారు చేశాడు. ఆ తరువాత, మిశ్రమాన్ని ఐస్ క్రీం రోల్స్‌లా తయారు చేశాడు. తయారైన ఐస్‌క్రీం రోల్స్‌ను ఒకదానిపై ఒకటి సర్వింగ్ ప్లేట్‌లో పేర్చాడు. దాని పై నుండి మళ్లీ కారామెల్, తరిగిన టమాటా ముక్కలు వేసి సర్వ్ చేస్తున్నాడు. పైగా అతడు ఈ ఐస్ క్రీమ్ తయారు చేయడానికి కేవలం 5 నిమిషాల సమయం మాత్రమే సరిపోతుందని అంటున్నాడు.

# గ్యాస్ స్టౌ ఇలా క్లీన్ చేస్తే మెరిసిపోతుంది




కిచెన్ క్లీనింగ్ అనేది అతి పెద్ద టాస్క్. దీనిని ఈజీగా చేసేందుకు కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. క్లీన్ చేసేటప్పుడు పరిశుభ్రత అది ముఖ్యం. వంటగదిని క్లీన్ చేయడం ఓ పెద్ద పనిగా చూస్తాం. కానీ, దీనిని క్లీన్ చేసేటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే నూనె మరకల నుండి మసాలాల వరకూ అన్ని మరకలు పోయి క్లీన్‌గా ఉంటుంది. అందుకోసం ఏమేం చిట్కాలు పాటించొచ్చో తెలుసుకుందాం.

నిమ్మరసం : గ్యాస్ స్టౌ క్లీనింగ్‌కి నిమ్మరసం, తొక్క రెండు బాగా పనిచేస్తాయి. వీటిని వాడి గ్యాస్‌స్టౌ పై మరకలని ఈజీగా తొలగించొచ్చు. ఇందుకోసం జిడ్డు మరకలపై నిమ్మ తొక్కని పెట్టి రబ్ చేయండి. కాసేపు రబ్ చేశాక నీటితో ఈ స్టౌన్ క్లీన్ చేయండి.

**బేకింగ్ సోడా :** ఒక్క బేకింగ్ సోడా ఉంటే చాలు.. ఎన్నో పనులు చేసుకోవచచు. గ్యాస్ స్టౌని తళతళ మెరిపించడంలో బేకింగ్ సోడా ది బెస్ట్. దీనిని కొద్దిగా తీసుకుని అందులో నిమ్మరసం లేదా వైట్ వెనిగర్ కలిపి పేస్ట్‌లా చేయండి. ఇలా తయారైన పేస్ట్‌ని చక్కగా గ్యాస్‌పై నేరుగా అప్లై చేసి కాసేపు ఉంచి ఆ మరకలని క్లీన్ చేయండి.

**వైట్ వెనిగర్:** వెనిగర్‌ని ఇంట్లోని మచ్చలు పోగొట్టేందుకు వాడుతుంటాం. కిచెన్‌లో స్టౌపై మరకలు ఉంటే ముందుగా వెనిగర్ తీసుకుని ఆ మరకలపై కొద్దిగా చల్లండి. ఓ ఐదారు నిమిషాల పాటు అలానే ఉంచి ఆ తర్వాత క్లీన్ చేయండి. ఇలా చేయడం వల్ల ఈజీగా మరకలు పోతాయి.

**డిష్ వాష్ లిక్విడ్ :** డిష్ వాష్ లిక్విడ్ కేవలం గిన్నెలు క్లీన్ చేసేందుకు మాత్రమే కాదు. కిచెన్‌ని మెరిపించేందుకు కూడా పని చేస్తుంది. దీంతో కిచెన్‌ని మెరిపించొచ్చు. ముందుగా స్టౌపై మరకలు ఉంటే స్పాంజిపై కొద్దిగా లిక్విడ్ వేయండి. దీంతో స్టౌని క్లీన్‌గా తోమి కడగండి. ఇలా చేయడం వల్ల స్టౌ క్లీన్ అవుతుంది.

ఉల్లిపాయలతో : ఉల్లిపాయలు ప్రతి ఇళ్ళల్లోనూ ఉంటాయి. వీటిని రుచికి, ఆరోగ్యానికి మాత్రమే కాదు. క్లీనింగ్‌కి కూడా వాడొచ్చని మీకు తెలుసా ఇందుకోసం మీరు ఏం చేయాలంటే కొన్ని ఉల్లిపాయ ముక్కల్ని తీసుకుని 20 నిమిషాల పాటు నీటిలో ఉడికించాలి. ఈ నీటిని కాసేపు చల్లార్చాలి. అదే నీటిని స్ప్రే చేసి ఓ ఐదారు నిమిషాలు ఉంచి చక్కగా క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మరకలు పోతాయి.






## విశాఖలో చిన్నపిల్లలను అమ్ముతున్న ముఠా అరెస్ట్




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో శిశువులను విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టయింది. త్రీటౌన్ పోలీసుల కథనం..స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆపరేషన్ చేపట్టారు. ప్లాన్తో ముఠా సభ్యులతో మాట్లాడి శిశువు కావాలని కోరారు. రూ.7 లక్షలకు ఒప్పించి సిరిపురం జంక్షన్కు 8 మంది 5నెలల చిన్నారిని తీసుకొచ్చారు. వారిని పట్టుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. బిడ్డను పోషించలేక అమ్ముకున్నట్లు తల్లి చెప్పినట్లు సమాచారం.

## అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విజయవాడలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన "అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం"పై దాడి చేసి ధ్వంసం చేసేందుకు ప్రయత్నించిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి అని భారత్ సమాజ్ డెవలప్ పార్టీ నాయకులు కార్యకర్తలు సుదీర్ఘంగా డిమాండ్ చేశారు. విగ్రహం మీద ఉన్న నేమ్ ఫలకం (నేమ్ ప్లేట్లు) విరగ్గొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చింతాడ సూర్యం తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ, గత ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పై దాడి చేయడం దారుణం అన్నారు. విగ్రహం పై ఉన్న నేమ్ ప్లేట్ని తొలగించేందుకు ప్రయత్నం చేయటం రాజ్యాంగమును అవమానించటమే అని ఆరోపించారు. మరి పోలీసుల సమక్షంలోనే జరగడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు యే ఒక్కరు కూడా దుర్మార్గపు రాజకీయాలు చేసి అంబేద్కర్ గారిని అవమాన పరిచే, ప్రయత్నం చేసే వారు ఎవరైనా శిక్ష అర్హులే అని హెచ్చిరంచారు. ప్రస్తుత ప్రభుత్వం వెంటనే నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నగరం నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహానికి భద్రత కల్పించక లేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. వై యస్ జగన్మోహన్ రెడ్డి గారు వచ్చిన తర్వాత అంబేద్కర్ గారి 125వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన 125 అడుగుల కాన్సీ విగ్రహాన్ని ప్రపంచంలోనే తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ ఆంధ్రప్రదేశ్లో ఏర్పాటు చేయడం జరిగింది.మరి ముఖ్యంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విగ్రహం విజయవాడ నగరం నడిబొడ్డిన ఏర్పాటు చేయడాని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు విగ్రహం ను కాపాడు వలసిన బాధ్యత వుంది అని అన్నారు బహుజనులు భారత్ దేశ ప్రజలు ఆరాధ్య దైవం అని కొనియాడిన భారత రాజ్యాంగము మరియు రాజ్యాంగ నిర్మాత పై దాడిని యావత్ భారతదేశ ప్రజలు ప్రజాస్వామ్యవాదులు సామాజిక వేత్తలు అదేవిధంగా అంబేద్కర్ వాదులు అందరూ కూడా తీవ్రంగా పరిగణించి అవసరమైతే ఉద్యమాన్ని తీవ్రతము చేయవలసి వస్తుంది అని అన్నారు బిఎస్డిపి, రాష్ట్ర కన్వీనర్ వాసుపల్లి సురేష్ మాట్లాడుతూ , అంబేద్కర్ గారిని టచ్ చేస్తే ఏమవుతుంది అని చెప్పి ప్రతి ఒక్క రు కూడా భయపడే విధంగాశిక్ష పడాలి అని బిఎస్డిపిఅంది అని అన్నారుపడే శిక్ష కూడా భయం ఉండాలని అన్నారు. మహిళ తరుపున దళిత బహుజన సేన మహిళా అధికార ప్రతినిధి గండి రాజేశ్వరి రాష్ట్ర అధ్యక్షులు సొంటేన జాన్విక్టర్ విశాఖ అధ్యక్షులు రెల్లి త్రినాధ్ పలువురు మాట్లాడుతూ, మేము హెచ్చరిస్తున్నాం రాజకీయాలలో ఏమైనా ఉంటే అది మీ వ్యక్త గతం కాని విగ్రహలు మీద చూపిస్తే మేము అనగా ప్రజలు ఊరుకోరు తగిన బుద్ధి చెప్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ సమాజ్ డెవలప్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు దళిత బహుజన సేన నాయకులు కార్యకర్తలు కొన్ని ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక రాజధానిగా విశాఖ

### దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి సాధిస్తుంది అని దక్షిణ నియోజక వర్గం శాసన సభ్యులు, జన సేన నగర అధ్యక్షుడు వంశీ కృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. సీతంపేట దరి రాజేంద్ర నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయం ప్రారంబోత్సవ పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ప్రారంభోత్సవంలో ప్రముఖ డైరెక్టర్ మెహర్ రమేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పెద్దలు విష్ణుకుమార్ రాజు, ఎమ్మెల్యే గణబాబు, పెద్దలు తాతారావు, ఉషాకిరణ్, పెద్దలు సుధాకర్, శివకుమార్ రెడ్డి, ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు. విశాఖ పేదలు , పార్టీ వర్గాలకు ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు ఇక్కడ నాయకులు అందుబాటులో వుంటారు. రాష్ట్రంలో అద్భుతమైన పాలన సాగుతోంది. వైసిపి పాలనను ప్రజలు ఎలా ఓడించారు అన్నది తెలిసిందే అన్నారు. ప్రజలు రాష్ట్రంలో కూటమి విజయంతో దీపావళి చేసుకున్నారు. సిఎం చంద్ర బాబు నాయుడు పాలన ఎలా వుంటుందో ప్రజలకు తెలిసిందే. ప్రధాని మోడీ సహకారంతో సు పరిపాలన చూపిస్తున్నారు. విశాఖ అభివృద్ధి కి బాటలు వేస్తున్నము. భోగా పురం ఎయిర్ పోర్టు, పోలవరం ప్రాజెక్టు సాకారం కానున్నాయి. విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి సాధిస్తుంది. ప్రకృతి అందాల నిలయం విశాఖ. పారిశ్రామిక వేత్తలు కూడా ముందుకు వస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆశయాలు సాధనకు కృషి చేస్తాం. ఎమ్మెల్సీ ఎన్నికలు తరువాత వైసిపి కి అమావాస్య వస్తుంది. ప్రజా వ్యతిరేకత వున్న దృష్ట్యా నే వైసిపి నాయకులు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కూటమి విజయం ఖాయం. జీ వీ ఎం సి ఎన్నికల్లో టిడిపి విజయమే ఇందుకు నిదర్శనం. పోర్టు కాలుష్యం నివారణకు అడుగు పడింది అన్నారు. దక్షిణంలో రైతు బజార్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం అని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

డైరెక్టర్ మెహర్ రమేష్ మాట్లాడుతూ, విశాఖ దక్షిణ ఎమ్మెల్యే గా విజయం సాధించిన వంశీ కి అభినందనలు తెలిపారు. విశాఖను ప్రగతి పథంలో నడిపించే సత్తా వంశీకే వుంది. సినిమా రంగంలో కూడా విశాఖ ఎంతో అభివృద్ధి సాధిస్తుంది. ముంబాయి, చెన్నై మాదిరిగా సముద్రం వున్న విశాఖ లో కూడా సినిమా పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుంది అన్నారు.

మీడియా సమావేశంలో జన సేన 33 వార్డు కార్పొరేటర్ బీసెట్టి వసంత లక్ష్మి, 39 వార్డు కార్పొరేటర్ సాధిక్, కార్పొరేటర్ గోవింద రెడ్డి, కార్పొరేటర్ బుజ్జి, ఉత్తర ఇంఛార్జి పీ.ఉషా కిరణ్, జన సేన 27 వార్డు అధ్యక్షుడు సురేష్, వేణు గారు, భారీగా కూటమి శ్రేణులు, పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ను వెంటనే అరెస్ట్ చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరాయి మహిళతో అక్రమ సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా కట్టుకున్న భార్యను, కన్నబిడ్డలను హింసిస్తున్న శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, అతని తల్లి, కుటుంబసభ్యులపై చట్టపరంగా కఠినచర్యలు చేపట్టి అరెస్ట్ చేయాలని విశాఖ యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం డిమాండ్ చేశారు. మీడియా ముఖంగా శ్రీనివాస్ తల్లి చేసిన కుల దూషణను తీవ్రంగా ఖండించారు.

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, భార్యాపిల్లలు ఉండగా వేరే మహిళతో ఉంటున్న దువ్వాడ శ్రీనివాస్ ను అతని తల్లి, కుటుంబసభ్యులు మందలించకుండా, తమకు న్యాయం చేయాలని అడిగిన దువ్వాడశ్రీనివాస్ భార్య వాణి, అతని కుమార్తె డాక్టర్ హైందవిని పరుష పదజాలంతో దూషించడమే కాకుండా, శెట్టిబలిజ యాత గౌడ సంఘీయులను జాతి తక్కువ, కులం తక్కువ అందంగా ఉండరు అంటూమీడియాలో దువ్వాడ శ్రీనివాస్ తల్లి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీటెక్ చదివి చెన్నైలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ, రియల్ ఎస్టేట్ రంగంలో స్థిరపడి మంచి పొజిషన్లో ఉన్న దువ్వాడ శ్రీనివాస్ అల్లుడు డాక్టర్ హైందవి భర్త మోహన్కుమార్ను కులం పేరుతో దూషించిన దువ్వాడ శ్రీనివాస్ తల్లి వ్యాఖ్యలనువిశాఖ యాత శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గీత కులాలను కించపరిచిన దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను వెంటనే అరెస్ట్ చేయాలని, వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే గీత కులాల తరఫున ఉద్యమాన్ని ఉధృతం చేయడంతోపాటు ముఖ్యమంత్రి, గవర్నర్లకు ఫిర్యాదు చేస్తామన్నారు. బహిరంగ క్షమాపణ చెప్పాలి. మహిళలపై వేధింపులు, కులదూషణపై జాతీయ మహిళా సంఘం, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘాలు స్పందించాలని కోరారు.

సమావేశంలో ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి అధ్యక్షుడు, సంచార సంఘం విశాఖ జిల్లా అధ్యక్షుడు రాజీవ్ గౌడ్ యాత, ఉత్తరాంధ్ర యాత శెట్టిబలిజ సంక్షేమ సంఘ రాష్ట్ర కార్యదర్శి ఒడిసెల సూరిబాబు, గెద్దాడ రమేష్, పోలవరపు శ్రీనివాసు, దొడ్డి రాజు, వడిసల సంపత్, సంపంగి ఈశ్వరరావు, కొల్లి ఈశ్వరరావు, నెల్లి రాజు, పిల్లి రమణ, పంపాన కన్నబాబు తదితర గీత సంఘీయులు పాల్గొన్నారు.

## విజెఎఫ్ ప్రెస్ క్లబ్లో వెలమ ఆత్మ గౌరవ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లగుడు గోవిందరావు ఆధ్వర్యంలో నేడు డాబా గార్డెన్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ వేదిక గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలమ సామాజిక వర్గానికి జరుగుతున్నటు వంటి అన్యాయం నేపథ్యంలో వెలమ ఆత్మగౌరవ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వెలమ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో అత్యధిక జనాభా గలిగిన వెలమ సామాజిక వర్గం ఆర్థిక సామాజిక విభిన్న రంగాల్లో ప్రతిసారి అన్యాయం జరుగుతూనే ఉంది ఈ నేపథ్యంలో వెలమ సామాజిక వర్గానికి బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని, త్వరలో జరగబోయే నామినేటెడ్ పదవులు భర్తీలో వెలమ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని దశాబ్దాలుగా రైతు ఆధారిత కుటుంబాలైనటువంటి వెనుకబడినటువంటి కుటుంబాలు అయి నటు వంటి వెలమ సామాజిక వర్గాన్ని బీసీ డీ జాబితా నుంచి బీసీఏ జాబితాలోకి మార్చాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలో వెలమ సామాజిక భవనాలకు స్థలాల కేటాయించాలని వెలమ నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వెలమ రైతులకు 100% సబ్సిడీతో రుణాలు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ పై డిమాండ్లను అమలు చేయాలని త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని మరియు రాష్ట్ర మంత్రులను కలవడం జరుగుతుందని ఇందుమూలంగా పాత్రికేయ మిత్రులందరికీ తెలియజేస్తున్నాము.

ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్ల సత్యం, కార్యదర్శి పెదిరెడ్ల శ్రీనివాస్ రావు, వైస్ ప్రెసిడెంట్ వరద రాజ్ కుమార్ , విశాఖపట్నం జిల్లా ఇంచార్జ్ రెడ్డి వెంకటేశ్వర్ రావు, అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ బర్ల పైడం నాయుడు, విజయనగరం జిల్లా ఇంచార్జ్ పెంట భాను ప్రకాష్, విజయవాడ ఇంచార్జి టి.హరీష్ రావు, తిరుపతి ఇంచార్జి పి.బాలు తదితరులు పాల్గొన్నారు.

## గొలగాం ఎస్సీ కాలనీలో ప్రజల సమస్యలు తక్షణం పరిష్కరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని గొలగాం పంచాయతీ ఎల్లారమ్మ ఎస్సీ కాలనీ లో తక్షణమే రోడ్లు, డ్రైనేజీలు, బోర్లు నిర్మించాలనీ ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పెదపాటి కళ్యాణి డిమాండ్ చేశారు. పెదపాటి కళ్యాణి మాట్లాడుతూ గొలగాం పంచాయతీ ఎల్లారమ్మ ఎస్సీ కాలనీలో గత 40 సంవత్సరాల నుంచి రోడ్లు డ్రైనేజీలు తాగునీటి సదుపాయం లేక ఇక్కడున్న ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో రోడ్ల పనులు నిమిత్తం నిధులు మంజూరైన కనీసం అధికారులు పట్టించుకోలేదని, గతంలో ఎస్సీ కాలనీలో చిన్నచిన్న పనులు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారని తెలిపారు.

ఇక్కడ సుమారు 200 కుటుంబాలు నివసిస్తున్నాయని, వర్షాలు కురిస్తే ఇక్కడ మట్టి రోడ్లు చాలా దారుణంగా తయారవుతున్నాయి. ఇక్కడున్న ప్రజలు చాలా ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు.

ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, యువ నాయకుడు దాడి రత్నాకర్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వెంటనే స్పందించి ఈ ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ మంజూరు చేయాలని ఈ ఎస్సీ కాలనీ ప్రజల తరపున కోరుకుంటున్నామని అన్నారు. గతంలో రోడ్డు నిర్మాణం నిమిత్తం మంజూరైన నిధులను నిర్లక్ష్యంగా ఆపేసిన అధికారులపై తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి పిల్లల శంకర్, జిల్లా కార్యదర్శి సిమ్మా శ్రీనివాస్, ఎస్సీ కాలనీ వార్డ్ మెంబర్ గుబుల నూకరత్నం, కసిపల్లి సంతోష్ కుమార్, శర్మ, మరియు ఎల్లారమ్మ ఎస్సీ కాలనీ గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## కాకతాంబ నగర్లో క్రికెట్ అకాడమీ ప్రారంభం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక డైట్ కళాశాల సమీపంలో ఉన్న కాకతాంబనగర్లో ఎస్వీఎల్ క్రికెట్ అకాడమీ ప్రారంభమైంది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సూచనల మేరకు జనసేన పార్టీ నియో జకవర్గ ఇన్ఛార్జి భీమరశెట్టి రాంకీ పాల్గొని అకాడమీని ప్రారంభించారు. ఈ మేరకు అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుం దన్నారు. విద్యార్థుల ప్రతిభ కేవలం తల్లిదండ్రులకే కాకుండా అనకాపల్లి జిల్లాకు కూడా గుర్తింపు తీసుకువచ్చేలా క్రీడల్లో ప్రత్యేక పాత్రపోషించాలని ఆకాంక్షించారు. అదే విధంగా భవ్యశ్రీ డెవలపర్స్ అధినేత కాండ్రేగుల నాయుడు మాట్లాడుతూ క్రికెట్ను ప్రోత్సహించేందుకు పేద విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలనే ఆలోచన అభినందించతగ్గ విషయమ న్నారు. ఇటువంటి సేవ చేయాలనే ఆలోచన అకాడమీ వ్యవస్థాపకుడు ఆడారి సతీష్కు రావడం అభినందనీయమన్నారు. విద్యార్థులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనకాపల్లికి ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా క్రీడాకారులు తమ ప్రతిభను కనబరచాలని పిలుపు నిచ్చారు. అనంతరం అకాడమీ వ్యవ స్థాపకుడు సతీష్ మాట్లాడుతూ క్రికెట్లో మన ప్రాంతం నుంచి పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా మట్టిలోని మాణిక్యాలను వెలికితీసే విధంగా ఇక్కడ శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ముందు గా క్రికెట్ శిక్షణా ప్రాంగణాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రాంకీని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యా యులు కర్రి మహాలక్ష్మినాయుడు, రవి, స్వర్ణ జ్యూయలర్స్ బుద్ద శ్రీను, కర్రి నర్సింగరావు, యువకులు పాల్గొన్నారు.

## అనకాపల్లి లో ఎలియన్స్ ఇంటర్నేషనల్ క్లబ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ఎలియన్స్ మెయిన్ క్లబ్ అనకాపల్లి శాఖ ఏర్పాటు అయింది. శ్రీ గ్రంధి కన్నయ్య పంతులు హాల్లో ఆదివారం జరిగిన క్లబ్ సర్వసభ్య సమావేశంలో పట్టణ ఎలియన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా జిల్లా వైస్ గవర్నర్ అల్లూరి ఉషారాణి నూతన క్లబ్ ప్రారంభించారు. క్లబ్ నూతన అధ్యక్షుడుగా కడిమిశెట్టి పి.వి స్వామి, కార్యదర్శిగా కె వి సత్యనారాయణ, కోశాధికారిగా వి ఎన్ కె హరనాథ్,ఉపాధ్యక్షులుగా కే శ్రీనివాసరావు, పిఎస్వి రవికుమార్, జాయింట్ సెక్రెటరీగా పి శంకర్, వీరితోపాటు మరో 13 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంటర్నేషనల్ ఆఫీసర్ బి తిరుపతి రాజు పాల్గొని నూతన కమిటీ సభ్యులు చేత ప్రమాణ స్వీకారం చేయించారు. 50 మంది సభ్యులతో అనకాపల్లి ఎలియన్స్ క్లబ్ ఏర్పడినది. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ, ఎలియన్స్ క్లబ్ అనకాపల్లిలో ప్రారంభించడం ఆనందంగా ఉందని, దీని ద్వారా అనేక సేవా కార్యక్రమంలు చేపడతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమములో క్లబ్ ప్రతినిధులు. ఎం విశ్వేశ్వరరావు, ఎస్ మహేశ్వర రావు, కే రాజేశ్వరరావు, కడిమి శెట్టిగాంధీ, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేపాకుల అలంకరణలో శ్రీ నూకాంబికా అమ్మవారు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం భాను సప్తమి ఆదివారం సందర్భంగా అమ్మవారిని వేపాకులతో అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ. 21కోట్ల భారీ విరాళం



**తిరుమల:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికి దాతలు తమకు తోచినంత విరాళం అందిస్తుంటారు. ఈ క్రమంలో టీటీడీ ప్రాణదాన ట్రస్ట్‌కు ఓ వ్యక్తి రూ. 21 కోట్ల భారీ విరాళం అందించారు.

పంజాబ్‌లోని ట్రైడెంట్ గ్రూప్‌కు చెందిన రాజిందర్ గుప్తా 11న) టీటీడీకి ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.21 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు దాత రాజిందర్ గుప్తా చెక్కును టిటిడి అదనపు కార్యనిర్వహణాధికారి సి వెంకయ్య చౌదరికి తిరుమలలోని వారి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అన్నదానం ట్రస్టుకు రూ.1 కోటి విరాళం బెంగళూరు, హైదరాబాద్‌కు చెందిన సుమధుర గ్రూప్ సీఎండీ మధుసూధన్ టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు భారీ విరాళం అందించారు. మధుసూధన్ రూ.1 కోటిని ట్రస్టుకు విరాళంగా ఇటీవల అందించారు. విరాళానికి సంబంధించిన డీడీని తిరుమలలోని గోకులం గెస్ట్ హౌస్ లో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు.

**ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.5 కోట్ల విరాళం**

తిరుమల శ్రీనివాసుడికి ఓ భక్తుడు ఇటీవల భారీ విరాళం అందజేశారు. తెనాలికి చెందిన నేషనల్ స్టీల్స్ సీఎఫ్ఓ సత్య శ్రీనివాస్ ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.1.5 కోట్లను విరాళంగా అందజేశారు. తిరుమల గోకులం గెస్ట్ హౌస్ లోని మీటింగ్ హాల్‌లో విరాళం చెక్కును దాత సత్య శ్రీనివాస్ టీటీడీ ఈవో శ్యామల రావుకు అందజేశారు.

## నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ చేసిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, ఇతర ప్రాంతాల్లో ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. పార్వతీపురంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కకు హాజరైన మంత్రి ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. యువత డ్రగ్స్ వైపు వెళ్లవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. సమాజంలో రోల్ మోడల్‌గా ఉండాలని ఆమె కోరారు. మీరు మీ కుటుంబాన్ని పైకి తీసుకురావాలి, మీ తల్లిదండ్రులలో ఆనందాన్ని నింపాలని ఆమె ఉద్బోధించింది. "దేశానికి తిరిగి ఇవ్వడం గురించి ఆలోచించాలి - యువతకు అలాంటి సామర్థ్యం ఉంది" అని ఆమె అన్నారు. "నాకు వంద మంది యువత ఉంటే దేశాన్ని మార్చగలను" అనే స్వామి వివేకానంద సూక్తిని పునరుద్ఘాటిస్తూ యువత స్ఫూర్తిగా నిలవాలని కోరారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ఆమె తెలిపారు. డ్రగ్స్ ఆరోగ్యంపై చాలా ప్రభావం చూపుతాయని, అనేక విధాలుగా కుటుంబాలకు ఆర్థిక భారానికి దారితీస్తాయిని ఆమె తెలిపారు. వ్యసనానికి గురైన వ్యక్తి బయటకు రాలేడని, మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని మంత్రి తెలిపారు. యువత డ్రగ్స్ ప్రభావంకు లోను కావద్దని, ప్రమాదకర ప్రభావాల పట్ల అవగాహన పొందాలని ఆమె కోరారు.జాయింట్ కలెక్టర్ శ్రీమతి ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి ఎస్ సేధు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి జి కేశవ నాయుడు, వికలాంగుల సంక్షేమ సహాయ సంచాలకులు కె కవిత, డ్వామా ప్రాజెక్టు అధికారి కె రామచంద్రరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తుంగభద్ర డ్యామ్ ను సందర్శించిన ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు, నిపుణుల బృందం

కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ గేటు కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. 19వ నెంబరు గేటు మూసివేసే సమయంలో గొలుసు తెగిపోవడంతో ఈ ఘటన జరిగింది. గేటు లేకపోవడంతో 35 వేల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. ఈ నేపథ్యంలో, ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు తుంగభద్ర ప్రాజెక్టును సందర్శించారు. ఆయన వెంట ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఇంజినీర్ ఇన్ చీఫ్, నిపుణులు కూడా హొస్పేటలో ఉన్న తుంగభద్ర డామ్ వద్దకు వెళ్లింది. అక్కడ జరుగుతున్న పునరుద్ధరణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. కొత్త గేటు బిగించడంపై అక్కడి ఇంజినీర్లతో మాట్లాడారు.

# శ్రావణ మంగళగౌరీ వ్రత పూజా విధానం

శ్రావణ మాసం లో వచ్చే నాలుగు మంగళవారాలు మంగళ గౌరీని పూజించాలి. పార్వతి దేవి కి మరొక పేరు (గౌరీ ) మంగళ గౌరీ. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల మహిళలకు సౌభాగ్యకరమైన "ఐదవతనం" కలకాలం నిలుస్తుందని ప్రతీతి. ఈ వ్రతాన్నిగురించి స్వయంగా శ్రీ కృష్ణుడు ద్రౌపదికి వివరించినట్లు పురాణాలు పేర్కొన్నాయి.

శ్రావణంలోని ప్రతి మంగళవారం కొత్తగా పెళ్లైన స్త్రీలు మాంగల్యానికి అధిదేవత 'గౌరీదేవి'ని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. అలా కొత్తగా వివాహమైన స్త్రీలు తమ మాంగల్యాన్ని పదికాలలపాటు పచ్చగా కాపాడమని కోరుతూ వివాహమైన సంవత్సరం మొదలు కొని ఐదేళ్లపాటు ఆచరించే వ్రతమే 'మంగళగౌరీ వ్రతం'. శ్రావణ మాసంలో ఎన్ని మంగళ వారాలు వస్తాయో అన్ని మంగళవారాలు ఈ వ్రతం చేసి మంగళగౌరీని పూజిస్తారు. వివాహమైన మొదటి సంవత్సరం పుట్టినింటి లోనూ, ఆ తరువాతి నాలుగు సంవత్సరాలు అత్తవారింటిలోనూ ఈ వ్రతాన్ని ఆచరించుకుంటారు. ఈ వ్రతం చేయడం వలన భోగభాగ్యాలే కాక, దీర్ఘ సుమంగళి భాగ్యం కూడా స్వంతమవుతుందని పురాణాలు పేర్కొంటున్నాయి. అందువలన పరమ శివుడు కూడా మంగళగౌరీని ఆరాధించి త్రిపురాసుర సంహారం చేశాడని ప్రతీతి.

**మంగళగౌరీ వ్రత నియమాలు**

తొలిసారిగా నోమును ప్రారంభించేటప్పుడు వ్రతం చేస్తున్నవారి తల్లి ప్రక్కనే వుండి వ్రతాన్ని చేయించడం శ్రేష్టం. అలాగే తొలి వాయనాన్ని తల్లికే ఇవ్వడం మంచిది. ఒకవేళ తల్లి లేకపోయినట్లయితే అత్తగానీ, లేదా ఇతర ముత్తైదువుల సహాయంతోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు.

నియమం 1::: వ్రతాన్నిఆచరించే మహిళలు తప్పనిసరిగా కాళ్ళకు పారాణి పెట్టుకోవాలి.

వ్రతాన్ని పాటించే రోజు రాత్రి ఉపవాసం ఉండాలి.

వ్రతాన్ని ఆచరించే నాటి ముందు రోజు, వ్రతం రోజూ దాంపత్య సుఖానికి దూరంగా ఉండాలి.

వ్రతానికి తప్పనిసరిగా ఐదుగురు ముత్తైదువులను పేరంటానికి పిలిచి వారికి వాయనములు ఇవ్వాలి. (శక్తిని బట్టి వారి వారి ఆచారం ప్రకారం వాయనములు ఇవ్వచును)

ఒకే మంగళగౌరీదేవి విగ్రహాన్ని ఆ నెలలో వచ్చే అన్ని వారాల్లో ఉపయోగించాలి. వారానికొక కొత్త విగ్రహాన్ని ఉపయోగించకూడదు.

నియమం 2 ::: ఆ సంవత్సరం వ్రతం పూర్తయిన తరువాత, వినాయక చవితి పండుగ పిదప, వినాయకుడి నిమజ్జనంతో పాటు అమ్మవారినీ నిమజ్జనం చేయాలి.

నియమం 3 :::: పూజకు గరికె, ఉత్తరేణి, తంగేడుపూలు తప్పనిసరిగా వాడాలి.

**మంగళగౌరీ వ్రతానికి కావలసిన వస్తువులు**

పసుపు, కుంకుమ వాయనమునకు అవసరమైన వస్తువులు. ఎర్రటి రవికె గుడ్డ, గంధము, పూలు, పండ్లు, ఆకులు, వక్కలు, తోరములకు దారము, టెంకాయ, పసుపు తాడు , దీపపు సెమ్మెలు -2, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన హారతి పళ్ళెం, గోధుమపిండితో గానీ, పూర్ణంతో గానీ చేసిన ఐదు ప్రమిదలు, కర్పూరం , అగరవత్తులు, బియ్యము, కొబ్బరిచిప్ప ,శనగలు, దీపారాధనకు నెయ్యి మొదలైనవి.

**మంగళగౌరీని ప్రతిష్టించుకునే విధానం**

వ్రతాన్ని ఆచరించే రోజున ఉదయాన్నేలేచి తల స్నానం చేసి,ఇంటిని శుభ్రంగా కడగాలి. పూజగదిలో గానీ, ఇంట్లో వ్రతం చేయదలుచుకున్న ప్రాంతంలో గానీ, ఒక మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో అష్టదళ పద్మములను ముగ్గుగా తీర్చిదిద్దాలి. దానిపైన బియ్యాన్ని పోసి బియ్యం పై ఒక కొబ్బరి చిప్పను ఉంచాలి. దానిమీద జాకెట్ బట్ట ఉంచి, తమలపాకులను పెట్టి, ఆ పైన మంగళగౌరీని ప్రతిష్టించుకోవాలి. మంగళ గౌరీని సాధారణంగా పసుపుతో చేసుకోవటం మంచిది.అయితే ఒక మాసమంతా ఉంచుకోవాలి కాబట్టి, పసుపుకు గోధుమ పిండిని కలిపి మంగళగౌరీని తయారు చేసుకోవాలి.మంగళగౌరీని ఐదు ముఖాలతో తయారు చేసుకోవాలి. అంటే పసుపు, గోధుమ పిండి మిశ్రమముతో ఒక పీఠముగా చేసుకుని, దానిపై నాలుగు మూలలా చిన్న స్తంభాలుగా ఉంచాలి. వాటి మధ్యలో ఐదవదాన్నిఉంచాలి. ఈ విధంగా మంగళగౌరీని ఐదు ముఖాలతో తయారు చేసుకుని పీఠముపై ప్రతిష్టించి, కుంకుమ, పూలను అలంకరించాలి.

పైన చెప్పినటువంటివే ప్రస్తుతం "మంగళగౌరీ" విగ్రహాలు వెండి లేదా బంగారపువి మార్కెట్టులో లభిస్తాయి. కొందరు వాటిని కూడా ఉపయోగిస్తున్నారు. వాటిని ఉపయోగించి లేదా పసుపుతో చేసి ప్రతిష్టించుకోవాలి లేక గౌరీ దేవి ఫొటో ని కూడా పూజించవచ్చు. పూజా పీఠాన్ని ఎవరి శక్తి కొద్దీ వారు అలంకరించు కోవచ్చు. ఈ విధంగా అమ్మవారిని ప్రతిష్టించుకుని వ్రతాన్నిచేసుకోవాలి.

**మంగళగౌరీ వ్రత విధానం**

**ఆచమనం:**

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా, ఓం మాధవాయ స్వాహా (అని మూడుసార్లు ఆచమనం చేయాలి)

ఓం గోవిందాయ నమః (నీళ్ళు వదిలి వెయవలెను)

విష్ణవే నమః మధుసూదనాయ నమః త్రివిక్రమాయ నమః వామనాయ నమః శ్రీధరాయ నమః ఋషీకేశాయ నమః పద్మనాభాయ నమః దామోదరాయ నమః సంకర్షణాయ నమః వాసుదేవాయ నమః ప్రద్యుమ్నాయ నమః అనిరుద్ధాయ నమః,పురుషోత్తమాయ నమః అధోక్షజాయ నమః నారసింహాయ నమః అచ్యుతాయ నమః జనార్ధనాయ నమః ఉపేంద్రాయ నమః హరయే నమః శ్రీ కృష్ణాయ నమః

**ఉత్తిష్ఠంతు భూతపిశాచా ఏతే భూమిభారకాః ఏతేషా మవిరోధేనా బ్రహ్మకర్మ సమారభే ॥**

(ప్రాణాయామం చేసి అక్షతలు వెనుకకు వేసుకొనవలెను.)

ఓం భూః ఓం భువః ఓం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్ ఓం అపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్

(కుడిచేతితో ముక్కుపట్టుకొని యీ మంత్రమును ముమ్మారు చెప్పవలెను)

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే

ఓం లక్ష్మీనారాయణభ్యాయం నమః

శ్రీ ఉమామహేశ్వరాభ్యం నమః

శ్రీ వాణిహిరణ్యగర్భాభ్యం నమః

శ్రీ శచిపురందరాభ్యం నమః

శ్రీ అరుంధతివసిష్టాభ్యం నమః

శ్రీ సీతారామాభ్యం నమః

సర్వేభ్యో దేవేభ్యో నమః మాతృభ్యో నమః, పితృభ్యో నమః

ఓం మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ మంగళ గౌరీ ప్రీత్యర్థం అద్యబ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే, భరతఖండే మేరోర్దక్షిణదిగ్భాగే, శ్రీశైలశ్య ఈశాన్య (మీరు ఉన్న దిక్కును చెప్పండి) ప్రదేశే కృష్ణ/గంగా/గోదావర్యోర్మధ్యదేశే (మీరు ఉన్న ఊరికి ఉత్తర దక్షిణములలో ఉన్న నదుల పేర్లు చెప్పండి) అస్మిన్ వర్తమాన వ్యావహారిక చంద్రమాన (ప్రస్తుత సంవత్సరం) దక్షిణాయనే,వర్ష ఋతవ్, శ్రావణ మాసే, శుక్ల పక్షే , శుభ తిథౌ, శుభవాసరే, శుభనక్షత్రే (ఈరోజు నక్షత్రము) శుభయోగే, శుభకరణే. ఏవంగుణ విశేషణ విషిష్టాయాం, శ్రీమాన్ (మీ గోత్రము) గోత్రస్య (మీ పూర్తి పేరు) నామధేయస్య ధర్మపత్నీ (పేరు) అహం మమోపాత్త దురితక్షయద్వారా యావజ్జీవ సామాంగల్య సిద్ధ్యర్థ పుత్ర, పౌత్ర సంపత్సౌభాగ్య సిద్ధ్యర్థం మమ వివాహ ప్రథమ వర్షాది పంచమ వర్ష పర్యంతరం శ్రీమంగళగౌరీ వ్రతం కరిష్యే. అద్య శ్రీ మంగళగౌరీ దేవతా ముద్దిశ్య శ్రీ మంగళగౌరీ దేవతా ప్రీత్యర్థం, సంభవద్భి ర్ద్రవై: సంభవితానియమేన ధ్యానవాహనాది షాడోశోపచార పూజాం కరిష్యే.

(అక్షతలు నీళ్ళతో పళ్ళెములో వదలవలెను.)

తదంగత్వేన కలశారాధనం కరిష్యే.

శ్లో : కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః

మూలే తత్రోస్థితోబ్రహ్మా మధ్యేమాతృగణా స్మృతాః

కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుందరా ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోహ్యథర్వణః

అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

(కలశపాత్రకు గంధము,కుంకుమబొట్లు పెట్టి పుష్పాక్షతలతో అలంకరింపవలెను. కలశపాత్రపై కుడిఅరచేయినుంచి ఈ క్రిందిమంత్రము చదువవలెను.)

శ్లో : గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి

నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

ఆయాంతు దేవపూజార్థం - మమ దురితక్షయకారకాః

కలశోదకేన పూజాద్రవ్యాణి దైవమాత్మానంచ సంప్రోక్ష్య

(కలశములోని జలమును పుష్పముతో దేవునిపైనా పూజాద్రవ్యములపైన,తమపైన జల్లుకొనవలెను.

పసుపుతో వినాయకుని తయారు చేసుకోవాలి

తదుపరి పసుపు వినాయకునిపై జలము జల్లుచు ఈ క్రింది మంత్రము చదువవలెను.)

మం : ఓం గణానాంత్వ గణపతిగ్ హవామహే కవింకవీనాముపమశ్రస్తవం

జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభి స్సీదసాదనమ్

శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి, ఆవాహయామి,నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి. శ్రీ మహాగణాధిపతి మీద అక్షతలు, గంధం పువ్వులు వేయవలెను .

ఓం సుముఖాయ నమః,ఏకదంతాయ నమః,కపిలాయ,నమః,గజకర్ణికాయ నమః,లంబోదరాయనమః,వికటాయ నమః,విఘ్నరాజాయ నమః,గణాదిపాయ నమః,ధూమకేతవే నమః,గణాధ్యక్షాయ నమః,ఫాలచంద్రాయ నమః,గజాననాయ నమః, వక్రతుండాయనమః, శూర్పకర్ణాయ నమః,హేరంబాయ నమః, స్కందపూర్వజాయ నమః,ఒం సర్వసిద్ది ప్రదాయకాయ నమః,మహాగణాదిపతియే నమః నానావిధ పరిమళ పత్ర పుష్పపూజాంసమ్ర్పయామి. మహాగణాది పత్యేనమః ధూపమాఘ్రాపయామి.

ఓం భూర్భువస్సువః ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్

సత్యంత్వర్తేన పరిషించామి అమృతమస్తు అమృతోపస్తరణమసి శ్రీ మహాగణాధిపతయే నమః గుడోపహారం నివేదయామి.

(నీరు నివేదన చుట్టూ చల్లుతూ) సత్యం త్వర్తేన పరిషించామి, అమ్రుతమస్తు అమృతోపస్తరణమసి, ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం బ్రహ్మణ్యే స్వాహా గూడ సహితఫల నివేదనం సమర్పయామి, మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.(నీటిని వదలాలి).

శ్రీ మహాగణాధిపతయే నమ: తాంబూలం సమర్పయామి, తాంబూలానంతరం ఆచమనం సమర్పయామి.

శ్రీ మహాగణాధిపతయే నమ: కర్పూర నీరాజనం సమర్పయామి.

అనేన మాయా చరిత గణపతి అర్చనేన భగవత: సర్వాత్మక: శ్రీ గణపతిర్దేవతా

సుప్రీత, సుప్రసన్న వరాదభవతు ! మమ యిష్టకామ్యార్థ సిద్ధిరస్తు !!

వినాయకునికి నమస్కరించి అక్షతలు తల మీద చల్లుకోవాలి.ఈ విధంగా మహాగణపతి పూజను ముగించిన అనంతరం మంగళగౌరీ వ్రతాన్ని ప్రారంభించాలి. పూజను ప్రారంభించే ముందు తోరణములను తయారు చేసుకోవాలి.

**తోర పూజ**

తెల్లటి దారమును ఐదు పోగులు తీసుకుని దానికి పసుపు రాసుకోవాలి. ఆ దారానికి ఐదు పూలు, ఐదు చోట్ల కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు పోగుల దారమును ఉపయోగించి, ఐదు పువ్వులతో ఐదు ముడులతో తోరములను తయారు చేసుకుని, పీఠం వద్ద ఉంచి, పుష్పములు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరములను పూజించి ఉంచుకోవాలి. ఈ విధంగా తోరములను తయారు చేసుకున్న అనంతరం పూజకు ఉపక్రమించాలి.

అనంతరం మంగళ గౌరీ పూజ ప్రారంభం

శ్రీ మంగళ గౌరీ ధ్యానమ్ :

ఓం శ్రీ మంగళ గౌరీ ఆవాహయామి

ఓం శ్రీగౌరీ రత్నసింహాసనం సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ అర్ఘ్యం సమర్పయామి

ఓంశ్రీమంగళ గౌరీ పాద్యం సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ ఆచమనీయం సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ పంచామృతస్నానం సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ శుద్ధోదకస్నానం సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ వస్త్రయుగ్మం సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ ఆభరణానే సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ మాంగల్యం సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ గంధం సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ అక్షాతన్ సమర్పయామి

ఓం శ్రీ మంగళ గౌరీ పుష్పాణి సమర్పయామి

అంటూ వరుసగా చదుపుకోవాలి. ఆయా ద్రవ్యాల పేరులు చెప్పేటప్పుడు దేవికి అని సమర్పించాలి.

రత్నసింహాసనాలు, బంగారు మాంగల్యం లాంటివి సమర్పించడం మనకు సాధ్యం కాదు కాబట్టి వీటికి బదులుగా అక్షింతలు లేదా పువ్వులు సమర్పించవచ్చు.

తరువాత శ్రీ మంగళ గౌరీ అష్టోత్తర నామములు

( శ్రీ గౌరీ అష్టోత్తరములు) చదవండి ..



ఆ తరువాత ఈ విధంగా చేయాలి.

ఓం శ్రీ మంగళ గౌరీ ధూపం ఆఘ్రాపయామి , అగరువత్తులు వెలిగించి చూపించాలి.

ఓం శ్రీ మంగళ గౌరీ దీపం దర్శయామి. కుందులలో నూనెపోసి వత్తులు వేసి దీపారాధన చేసి చూపించాలి.

ఓం శ్రీ మంగళ గౌరీ నైవేద్యం సమర్పయామి నైవేద్యం సమర్పించాలి.

ఓం శ్రీ మంగళ గౌరీ తాంబూలం సమర్పయామి తమలపాకులు వక్కలతో తాంబూలం సమర్పించాలి.

ఓం శ్రీ మంగళ గౌరీ నీరాజనం సమర్పయామి కర్పూరం వెలిగించి హారతి ఇవ్వాలి.

ఓం శ్రీ మంగళ గౌరీ మంత్రపుష్పం సమర్పయామి పువ్వులు వేయాలి.

ఓం శ్రీ మంగళ గౌరీమీ ప్రదక్షిణ నమస్కాన్ సమర్పయామి ప్రదక్షిణలు చేయాలి.

ఓం శ్రీ మంగళ గౌరీ నమస్కారన్ సమర్పయామి. నమస్కరించాలి.

**శ్రీ మంగళ గౌరీ వ్రతకథ :**

పూర్వం ధర్మపాలుడనే ఒక ధనికునికి సదాచార సంపన్నురాలైన భార్య ఉండేది. కానీ వారికి పుత్ర సంతానం లేదు. వారు ఎన్నో వ్రతాలు చేశారు. దానాలు చేశారు. కానీ సంతానం కలగలేదు. ఒకనాడు భర్త అనుమతితో భార్య తన ఇంటి ముందునుంచి వెళ్లే భిక్షకుని జోలెలో బంగారం వేయగా, అతను కోపించి సంతానం కలుగకుండుగాక అని శపించాడు. దాంతో ఆ దంపతులు అతణ్ని ప్రార్థిస్తే అల్పాయుష్కుడైన ఒక కుమారుడు కలుగుతాడని, అయితే అతనిని పెళ్లాడే అమ్మాయి తల్లి 'మంగళ గౌరీ వ్రతం' చేసి కుమార్తెకు వాయనమిస్తే ఆ ప్రభావంవల్ల ఈ కుమారుడు మరణించడని అంటే ఆమెకు వైధవ్యం ప్రాప్తించదని భిక్షువు సూచించాడు.

అనంతరం వారు సంతానవంతులై కుమారునికి పదహారేళ్ల వయసురాగానే కాశీకి వెళ్లే వీరికి మార్గ మధ్యంలో దైవలీల ఫలితంగా మంగళగౌరీ వ్రతాన్ని చేసిన తల్లి గల 'సుశీల' అనే కన్యతారస పడుతుంది. సుశీల తల్లిదండ్రులను ఒప్పించి సుశీలతో తమ కుమారుని వివాహం జరిపిస్తారు. ఆమె సాహచర్యంతో భర్తకు పదహారేండ్ల అకాల మరణం ఉన్నా 'మంగళగౌరీ' వ్రతవాయినం తీసుకున్న కారణంగా భర్త పూర్ణాయుష్కుడవుతాడు. కాబట్టిన శ్రావణ మంగళ గౌరీ వ్రతాచరణ వలన స్త్రీలకు వైధవ్యం రాదని, పుణ్య స్త్రీలుగానే ఉంటారని పురాణ ప్రతీతి.

మంగళ గౌరీని ఉత్తరేణి దళాలతోనూ, గరికతోనూ అర్చించడం తప్పనిసరి. మహానివేదనలో పూర్ణపు కుడుములు, పులగం, బియ్యంతో చేసిన పరమాన్నాన్ని నివేదించాలి. వ్రతం నాటి సాయంత్రం ముత్తైదువలను పిలిచి నానబెట్టిన శనగలు వాయనంగా ఇచ్చి వారి ఆశీర్వచనాలు పొందాలి.ఈ వ్రతంలో ప్రత్యేకంగా పేర్కొన దగింది తోరపూజ. పసుపు పూసిన దారాన్ని మూడు పొరలుగా తీసుకుని, దానికి తొమ్మిది ముళ్లు వేస్తారు. ఆ దారానికి మధ్యమధ్యలో దవనాన్ని కడ్తారు. ఈ తోరాలను గౌరీ దేవి ముందు పెట్టి పూజచేసి ఒక తోరాన్ని పూజచేసిన వారు కట్టుకుంటారు. రెండవ తోరాన్ని ముత్తైదువకు ఇస్తారు. మూడో తోరాన్ని గౌరీదేవికే సమర్పిస్తారు. ఈ విధంగా చేసే వ్రతాల ద్వారా సర్వ వాంచాఫలసిద్ధి కలుగుతుంది.

ఈ వ్రతంలో ఆకులు, వక్కలు ఐదేసిచొప్పున ఉంచి ఐదు జ్యోతులతో గౌరీదేవికి మంగళహారతి ఇస్తారు. తరువాత వాటిని సెనగలతో కలిపి తల్లికిగాని, బ్రాహ్మణ ముత్తైదువకు గాని వాయనంగా ఇస్తారు. ఇది చాలా మంచి శుభకరమైన వ్రతం.మంగళగౌరీ కటాక్షం వల్లే కుజుడు మంగళ వారానికి అధిపతి అయ్యాడు. ఆడవారి ఐదోతనాన్ని రక్షించే ఈ మంగళ గౌరీ వ్రతాన్ని అయిదేళ్లు చేసి ఉద్యాపన చేస్తారు.

మధ్యలో ఏదైనా కారణాల వల్ల ఆటంకం ఏర్పడితే ఆ తదుపరి సంవత్సరం నుండి వ్రతాన్ని కొన సాగించాలి. చివరగా ఉద్యాపన చేసి వ్రతాన్ని ముగించాలి.

# स्वच्छता में सुधार करें कमिश्नर पी.संपत कुमार।



विशाखापत्तनमरू जीवीएमसी आयुक्त पी. घ्संपत कुमार ने क्षेत्रीय अधिकारियों को जीवीएमसी 8वें क्षेत्र में स्वच्छता में सुधार करने का निर्देश दिया है। सोमवार को उन्होंने अधिकारियों के साथ बुची राजुपालेम, बाजी जंक्शन और जोन 8 के अन्य क्षेत्रों का दौरा किया।

इस दौरे के दौरान कमिश्नर ने कई इलाकों में सफाई कार्यों को देखा और कहा कि सड़कों और कॉलोनियों से नियमित रूप से निकलने वाले कचरे को हटाने के लिए तुरंत वाहनों की व्यवस्था की जाए और शहर को डस्ट बिन मुक्त शहर के रूप में विक. सित करने की योजना बनाई जाए. जोन–8 के वार्डों एवं स्वच्छता कार्यों में सुधार हेतु कदम उठाये जायें। मुख्य नहर में कचरा हटा रहे सफाई कर्मचारी से बात कर प्रतिदिन कितने घंटे और किन–किन क्षेत्रों में ड्यूटी करते हैं, इसकी जानकारी लेते हुए स्वास्थ्य सुरक्षा के लिए दस्ताने पहनकर सफाई कार्य करने की सलाह दी., बजाय इसके कि सभी सफाई कर्मचारियों को सफाई की सारी जिम्मेदारियां दी जाएं, सफाई कर्मचारियों को केवल मुख्य नहरों की सफाई के लिए विशेष जिम्मेदारियां सौंपी जाएं, ताकि नहरें हमेशा खाली रहें। आयुक्त ने जोनल कमिश्नर हेमावती को आदेश दिया कि वे निवासियों को जागरूक करने के लिए कार्यक्रम आयोजित करें कि वे नालियों में कचरा फेंके बिना स्वच्छ रहेंगे।

इसके बाद जोनल कमिश्नर को फुटपाथ पर अतिक्रमित व्यवसाय को तुरंत हटाने, फुटपाथ को पैदल यात्रियों के लिए उपलब्ध कराने, डेंगू, मलेरिया, डायरिया जैसी मौसमी बीमारियों के प्रसार को रोकने के लिए एंटी लार्वा ऑपरेशन, उन्मूलन के उपाय करने का निर्देश दिया गया. और आवासीय क्षेत्रों में जन जागरूकता कार्यक्रम।

आयुक्त ने पर्यवेक्षण अभियंता राममोहन राव को बाजी जंक्शन के आवासीय क्षेत्र में मुख्य सड़क के पास मरम्मत की गई नहर की मरम्मत और मरम्मत करने, पास के अन्ना कैंटीन का निरीक्षण करने और आवश्यक कार्यों को पूरा करने और इसे जनता के लिए सुलभ बनाने का निर्देश दिया।

## जगन का बयान अनावश्यक प्रलाप है –मंत्री अनिता



राजामहेंद्रवारामरू गृहमंत्री अनीता ने कहा कि वाईएसआर कांग्रेस पार्टी अध्यक्ष जगन्नाथ सुरक्षा काम नहीं की है। उन्होंने राजामहेंद्रवाराम जेल का निरीक्षण करते हुए यह बात कही। जगन को डर है कि सुरक्षा नहीं होने पर लोग हमला कर देंगे! अगर राज्य में 20000 पुलिस कर्मियों की कमी है तो क्या उन्हें 900 सुरक्षा कर्मियों की जरूरत है! हमारे नेता चंद्रबाबू नायडू 53 दिनों से जेल में थे जबकि उन्होंने कुछ भी गलती नहीं किया है! आज स्थिति बदल गई है।

## 5 लाख से ज्यादा श्रद्धालुओं ने किया अमरनाथ दर्शन



श्रीनगर (विशाखा समाचार)रू इस बार अमरनाथ यात्रा के लिए श्रद्धालुओं की भीड़ चरम पर है। यात्रा के पहले दिन से ही श्रद्धालु बाबा अमरनाथ के दर्शन के लिए उत्सुक थे. यात्रा में अभी आठ दिन बाकी हैं, लेकिन दर्शनार्थियों की संख्या ने पिछले 12 साल का रिकॉर्ड तोड़ दिया है. 29 जून से शुरू हुई तीर्थयात्रा में अब तक 5.10 लाख से ज्यादा श्रद्धालु पवित्र गुफा के दर्शन कर चुके हैं. इससे पहले, 2011 में 6.34 लाख तीर्थयात्री और 2012 में 6.22 लाख तीर्थयात्री यहां आए थे।

अमरनाथ यात्रा का टूटा 12 साल का रिकॉर्ड रू इस बार यात्रा 19 अगस्त को श्रावण पूर्णिमा यानी रक्षाबंधन के दिन समाप्त होगी. रविवार को 1244 श्रद्धालुओं ने पवित्र गुफा के दर्शन किये. इनमें 613 पुरुष, 243 महिलाएं, 8 बच्चे, 25 भिक्षु और 355 अन्य शामिल थे। अब तक आगंतुकों की संख्या 5,11,813 तक पहुंच गई है. हालांकि रविवार को तीर्थयात्री जम्मू यात्री निवास से नहीं निकले। 5 अगस्त को, जो इस वर्ष अनुच्छेद 370 की समाप्ति के पांच वर्ष पूरे हुए, सुरक्षा चिंताओं के कारण यात्रा जत्था शुरू नहीं किया गया, लेकिन यात्रा शेष अवधि के दौरान जारी रही।

# प्रोजेक्ट रद्द हो जायेंगे

## परियोजनाओं में कोई प्रगति नहीं दिखी

### जमीन अधिग्रहण नहीं हुआ



(विशाखा समाचार) :बेहतर सड़क सुविधा ही उन क्षेत्रों के सर्वांगीण विकास का स्रोत है। एक अकेली सड़क पूरे क्षेत्र का चेहरा बदल सकती है। इसीलिए वर्तमान केंद्र सरकार बुनियादी ढांचा परियोजनाओं, विशेषकर सड़क परियोजनाओं को उच्च प्राथमिकता दे रही है। हर साल पूंजीगत व्यय बढ़ाकर बुनियादी ढांचे के निर्माण पर जोर दे रही है। लेकिन भले ही यह केंद्र सरकार है जो राष्ट्रीय राजमार्गों को पूरी तरह से वित्तपोषित करती है, लेकिन आवश्यक भूमि एकत्र करना और प्रदान करना संबंधित राज्यों की जिम्मेदारी है। इन दिनों जब हर राज्य अपने राज्य के लिए राजमार्ग और एक्सप्रेसवे परियोजनाओं के लिए केंद्र के पास आवेदन कर रहा है, परियोजना को मंजूरी मिलने में देरी के कारण सभी राज्य भूमि अधिग्रहण करने और परियोजना सौंपने के लिए उत्सुक हैं।

लेकिन पंजाब राज्य सरकार ऐसे व्यवहार कर रही है जैसे सबका रास्ता एक है और मेरा रास्ता दूसरा है। नतीजतन, राज्य में निर्माणाधीन 41 राष्ट्रीय राजमार्ग परियोजनाएं धीमी गति से चल रही हैं। हाल ही में इस मुद्दे पर समीक्षा करने वाले केंद्रीय सड़क परिवहन और राजमार्ग मंत्री नितिन गडकरी ने पंजाब सरकार के व्यवहार पर अत्यधिक अधीरता व्यक्त की। भूमि अधिग्रहण कर नहीं सौंपने पर भी राज्य सरकार किसानों और भूस्वामियों की ओर से परियोजना निर्माण कंपनियों पर हो रहे हमलों पर नियंत्रण नहीं कर पा रही है. नतीजतन, कई परियोजनाएं रुकी हुई हैं। राज्य भर में स्वीकृत 1,500 किमी की लंबाई वाली 41 राजमार्ग परियोजनाओं के लिए केंद्र रुपये खर्च करेगा। 52,000 करोड़ खर्च हो रहे हैं. उनमें से 7 छोटी परियोजनाएं 80–90: पूरी हो चुकी हैं, जबकि शेष 34 बड़ी परियोजनाओं में कोई प्रगति नहीं देखी गई है। इसका कारण यह पाया गया कि भूमि अधिग्रहण नहीं किया गया था.

## शिशु माफिया गैंग को पुलिस द्वारा गिरफ्तार किया



विशाखापट्टनम : नगर के श्रीपुरम जंक्शन के पास नवजात शिशु का बिक्री के लिए बोली लगाया गया। इस बात की जानकारी मिलते ही 3 टाउन क्राइम पुलिस शिशु माफिया गैंग के आठ लोगों को गिरफ्तार किया है। पता चला है की बोली 7,00,000 तक चल रहा था। सूत्रों के हवाले से पता चला कि सरकारी अस्पतालों के गायनिक वार्ड में कुछ कुछ गैंग कम कर रहा है। गरीब परिवार के बच्चों को तस्करी कर खुले आम बेचा जा रहा है।

पुलिस इस विषय को लेकर गंभीर रूप से जांच करने लगी है! माना जा रहा है कि एक–दो दिनों के अंदर और कुछ लोगों को गिरफ्तार किया जा सकता है।

### बीएसएफ ने अंतरराष्ट्रीय सीमा के पास से 7 बांग्लादेशियों को पकड़ा

शिलांग (विशाखा समाचार) : सीमा सुरक्षा बल ने मेघालय पुलिस की मदद से एक पुलिस चौकी पर दो भारतीय मददगारों के साथ सात बांग्लादेशी नागरिकों को गिरफ्तार किया है। बीएसएफ ने बताया कि बांग्लादेश में जारी हिंसा और अशांति को देखते हुए बीएसएफ ने मेघालय में भारत–बांग्लादेश सीमा पर सुरक्षा बढ़ा दी है। बीएसएफ ने अंतरराष्ट्रीय सीमा के पास 7 बांग्लादेशियों को पकड़ा, दो भारतीय मददगार हिरासत में, बीएसएफ ने कहा कि भारतीय मददगारों के साथ पकड़े गए सभी अवैध बांग्लादेशी प्रवासियों को आगे की जांच और कानूनी कार्रवाई के लिए राज्य पुलिस को सौंप दिया गया है। इससे पहले बीएसएफ ने अंतरराष्ट्रीय सीमा पर हाल ही में एक ऑपरेशन में दो तस्करों को पकड़ा था। बीएसएफ ने तस्करों के पास से मवेशी और फेनिडाइल की बोतलें जब्त कीं।

## आत्महत्या की राह पर दिव्वेला माधुरी



श्रीकाकुलम जिले के टेकली से वाईएसआर कांग्रेस पार्टी नेता दुव्वडा श्रीनिवास राव और उनकी पत्नी वाणी के बीच चल रहे पारिवा. रिक विवाद पर चर्चा हो रही है।श्रीनिवास अपनी पत्नी वाणी से दूर रह रहे हैं। वाणी श्रीनिवास राव पर दिव्वेला माधुरी नाम की एक स्थानीय महिला के करीबी रहकर परिवार को अलग–अलग करने का आरोप लगा रही है। हाल ही में श्रीनिवास के घर के सामने अपनी बेटी के साथ आ रही थी। उसने उन पर हमला करने की कोशिश की थी। इसे पारिवारिक कलह हो गया। इस क्रम में रविवार को अपनी कार में निकली दिव्वेला माधुरी ने पलासा मंडल के लक्ष्मीपुरम टोल प्लाजा को पार करने के बाद एक कड़ी कर से जा टकराई इस हादसे में माधुरी की कर पलट गई बुरी तरह से घायल हो गई थी। स्थानीय लोगों ने उसे पलसा सरकारी अस्पताल में भर्ती कराया। वहा माधुरी इलाज करवाने से इनकार कर दिया। वहा पता चला है कि दुव्वाद वाणी ने उनकी व्यक्तित्व को बदनाम करने के लिए बात की। उनके बच्चे के डीएनए परीक्षण के बारे में अनुचित टिप्पणियां की परेशान हो गई और डिवाइडर से जा टकराई। आत्महत्या करने के लिए कर मैं सड़क पर आई और दुबारा डिवाइडर से जा टकराई। जोर दे कर कहा कि उनको तब इलाज करना है जब वाणी को गिरफ्तार किए जाएंगे। आखिरकार डॉक्टर ने इलाज करदिय बाद में बेहतर इलाज के लिए विशाखापट्टनम स्थानांतरित कर दिया गया।

## स्कूल बस पलट गई एक छात्र की मौत अन्य घायल

ओबुलुवारी पल्ली : अन्नामय्या जिले के ओबुलुवारी पल्ली के पास एक स्कूल बस पलट गई। हादसा उसे वक्त हुई जब छात्रों को लेकर निकल रही श्रीवनी की स्कूल बस सड़क के किनारे एक चट्टान पर चढ़ गई। इस घटना में बस के दरवाजे के पास बैठे छात्र भविष्य (8) की मौत हो गई और कुछ विद्यार्थियों को मामूली चोट आया। घायल विद्यार्थियों को प्रथम उपचार के लिए नजदीकी अस्पताल ले जाया गया।



# सदमे से मौत



खम्मम – डोनेपुडी के महेश बाबू (40) रविवार की रात स्थानीय नहर के किनारे हनुमान मंदिर के पास अपने घर में अपने पालतू कुत्ते को नहलाने के लिए गर्म पानी के लिए हीटर चालू करने गए। इसी बीच फोन आया तो उसने फोन पर बात करते करते पानी की जगह उसकी बांह के नीचे हीटर लगाकर स्विच ऑन कर लिया। इससे उसे करंट लग गया और वह नीचे गिर गया। घबराई पत्नी दुर्गा देवी महेश बाबू को अस्पताल ले गईं। लेकिन डॉक्टरों ने कहा कि वह पहले ही मर चुका था।

## सुप्रीम कोर्ट पहुंचे केजरीवाल के फैसले को चुनौती



नईदिल्ली (विशाखा समाचार) : दिल्ली के मुख्यमंत्री अरविंद केजरीवाल ने उत्पाद शुल्क नीति घोटाले से संबंधित केंद्रीय जांच ब्यूरो मामले में उनकी गिरफ्तारी को रद्द करने से इनकार करने के उच्च न्यायालय के आदेश को सुप्रीम कोर्ट में चुनौती दी है। केजरीवाल ने दिल्ली एक्साइज पॉलिसी मामले में जेल से रिहाई की मांग को लेकर सोमवार को सुप्रीम कोर्ट में याचिका दायर की। केजरीवाल ने सीबीआई मामले में जमानत के लिए शीर्ष अदालत में याचिका भी दायर की है। सोमवार को भारत के मुख्य न्यायाधीश डीवाई चंद्रचूड़ के समक्ष तत्काल सुनवाई के लिए अरविंद केजरीवाल की याचिका का उल्लेख किए जाने की उम्मीद थी।

केजरीवाल पहुंचे सुप्रीम कोर्ट, सीबीआई से जुड़े मामले में हाई कोर्ट के फैसले को दी चुनौती उन्होंने दिल्ली उच्च न्यायालय के 5 अगस्त के फैसले पर सवाल उठाया है, जिसमें कहा गया था कि केजरीवाल की गिरफ्तारी न तो अवैध थी और न ही बिना किसी उचित आधार के क्योंकि उनकी हिरासत और रिमांड को सही ठहराने के लिए सीबीआई के पास र्पर्याप्त सबूतश थे।




गठबंधन ने स्थानीय निकाय के एमएलसी प्रत्याशी की घोषणा की।

बैरा दिलीप चक्रवर्ती बने विशाखा एमएलसी गठबंधन के उम्मीदवार। इस महीने की 30 तारीख को एमएलसी चुनाव बोत्सा सत्यनारायण जो वाईसीपी उम्मीदवार के रूप में नामांकन दाखिल किया। बोत्सा से टकराएंगे बैरा दिलीप चक्रवर्ती।

## ४८ घंटे के भीतर किसानों को नगद राशि का भुगतान।



एलुरु : मंत्री नादेंडला मनोहर एलुर में किसानों को अनाज का बकाया जारी करने के अवसर पर बात की। मंत्री नादेंडला मनोहर ने आलोचना की है कि वाईएसआर कांग्रेस पार्टी सरकार की अराजकता के कारण राज्य आर्थिक रूप से पीछड गया है। कठिन समय के बावजूद पिछले महीने किसानों को 1000 करोड रुपए का निकट राशि जारी किया गया है। आज हम शेष 674 करोड रुपए उपलब्ध करा रहे हैं। जो बटाईदार किसान हार गए हैं, उनका समर्थन करना हमारी जिम्मेदारी है। मनोहर ने कहा कि अगले खरीफ सीजन में हम 48 घंटे के भीतर किसने के खाते में पैसा जमा कर देंगे।

## पेद्दी रेड्डी पीड़ितों की संख्या हजारों में

तिरुपतिरू मंत्री अंगनी सत्य प्रसाद ने कहां की मदनपल्ली फाइल जलाने की जांच तेजी से चल रही है। मंत्री गोट्टिपटि रवि ने कहा उनके साथ तिरुपति वकुल माता के दर्शन किए इस अवसर पर सत्य प्रसाद ने संबोधित किया। पद्दी रेड्डी अनुयायियों के घरों में भूमि अनियमिताओं से सैकड़ो फाइल मिली है। मदनपल्ली फाइल चोरी के मामले में कुछ भी छोड़ने का कोई रास्ता नहीं है। हजारों पद्दी रेड्डी पीड़ित है सत्य प्रसाद ने कहा कि उसे परिवार सैकड़ो एकड़ जमीन पर कब्जे के सबूत मिले हैं।



विशाखासमाचार हिंदी पृष्ठ में अपनी विज्ञापन, न्यायालय नोटिस, नाम सुधार, निविधा अनुसूचना, अनूदित कार्य, अन्य के लिए संपर्क करें - कें.वी.शर्मा- 7075408286, राघवेंद्र मिश्रा - 8464006295.

# ఆటో డ్రైవర్ లకు ప్రత్యామ్యాం చూపించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలు వల్లఆదాయం కోల్పోయిన ఆటో డ్రైవర్ కు ప్రత్యామ్నాయని చూపించాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి డిమాండ్ రాష్ట్ర ప్రభుత్వం అగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో నష్టపోయిన ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఆదాయం చూపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం జీవీఎంసీ గాంధీ బొమ్మ దగ్గర ధర్నా జరిగినది. ఈ ధర్నా నుద్దేశించి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామన మూర్తి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యంపై పునర ఆలోచించాలని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం వల్ల నష్టపోయిన ఆటో డ్రైవర్లకు ప్రత్యమ్నాయ ఆర్థిక ఆదాయం చూపించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం టోల్ గేట్లు పెట్టాలన్న ప్రతిపాదనను వెంటనే విరమించాలని నిబంధనలకు విరుద్ధంగా ఉన్న విజయనగరం జిల్లా జొన్నాడ టోల్గేట్ విశాఖ జిల్లా అగనంపూడి టోల్గేట్లను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దశలవారు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు అధికారులకు వస్తే జరిమానాలు పెంచే జీవో నెంబర్ 21 మరియు 31 రద్దు చేస్తామని డీజలు పెట్రోల్ ధరలను జిఎస్టి పరిధిలోకి తెచ్చి ఆటో డ్రైవర్లు ఆదుకుంటామని బ్యాడ్జీమున్న డ్రైవర్లకు 15000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చి మూడు నెలలు గడిచిన ఒక్కటి అమలు చేయలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ఆటో అండ్ మోటార్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త అందోళన చేపడతామని హెచ్చరించారు ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల గోవింద మాట్లాడుతూ, పెరిగిన డీజీలు ఆటో విడి భాగాలు ధరలు తో పాటు ఓలా ఊబర్ రాపిడి వాహనాల వల్ల ఆదాయం కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవలసిన ప్రభుత్వా లే ఆర్థిక బారాలు వేయడానికి కోరుకుంటున్నాయని మండిపడ్డారు. ఆటో డ్రైవర్ల ఆర్థిక పై భారాలు వేసే జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీవో పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్ల మీద పెడుతున్న అక్రమ కేసులు వెంటనే ఆపాలని ఆటోల మీద ఉన్న పాత ఈ చలనాలు రద్దు చేయాలని ఆటో కు సిటీ పర్మినెంట్లు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎస్ మధు రెడ్డి గాజువాక ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ చంటి అప్పలరాజు రావికృష్ణ అడ్డూరి శంకరు ఎస్ చెన్నారెడ్డి కొల్లి సన్యాసి రావు నూకరాజు ఎం అప్పలనాయుడు ఎల్ గోవిందు బంగారయ్య వై వెంకట్ ఎంఏ ఖాన్ అప్పలరాజు లక్ష్మణరావు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉంది-ఆరేటి మహేష్ బాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికలు, ప్రజాస్వామ్యం అంటూ వైసీపీ నేతలు మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉంది- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు ఎలా జరిపించారో ప్రజలందరికీ తెలుసు. స్థానిక సంస్థలలో నామినేషన్లు కూడా స్వేచ్ఛాయుతంగా వేయలేని పరిస్థితులను రక్తపాతంతో సృష్టించారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినటువంటి వ్యక్తి జగన్ రెడ్డి. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల యొక్క బలం వైసీపీకే ఉంటే క్యాంపు రాజకీయాలను ఎందుకు నిర్వహిస్తున్నారు?

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను పక్క రాష్ట్రాలకు ఎందుకు పంపారు? వైసీపీకి మెజారిటీ సభ్యుల బలము ఉన్నప్పుడు బొత్స గుడివాడలకు ఎందుకు ఉలికిపాటు? వైసీపీకి మెజారిటీ ఉంటే కూటమి తమ అభ్యర్థిని ఎన్నికల బరిలో పెట్టకూడదా? ఇది ప్రజాస్వామ్యమా లేకపోతే రాజారెడ్డి రాజ్యమా? ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీ అయినా ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు. అది రాజ్యాంగం కల్పించిన హక్కు. రాష్ట్రంలో వైసీపీ తప్ప ఏ రాజకీయ పార్టీ ఉండకూడదని గత స్థానిక సంస్థల ఎన్నికలలో అక్రమంగా గెలిచారు. జగన్ రెడ్డి నియంతృత్వ పోకడలు నచ్చకే ప్రజలు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారు. గుడివాడ అమర్ కు విశాఖలో రాజకీయాలకు కాలం చెల్లింది. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో ప్రజల తిరస్కరణకు గురి అయిన వ్యక్తి సిగ్గు లేకుండా మాట్లాడటం హాస్యాస్పదం. వైసీపీకి చెందిన మీ ప్రజా ప్రతినిధులు నిజంగా మీతో ఉంటే కూటమి అభ్యర్థిని నిలబెట్టవద్దని పదే పదే ఎందుకు చెబుతారు? ఎన్ని క్యాంప్ రాజకీయాలు నడిపినా మీ వైసీపీ ప్రజాప్రతినిధులే మీకు ఓటు వేయడానికి ఇష్టపడటం లేదు. కూటమి పార్టీలు గేట్లు తెరిస్తే వైసిపి పూర్తిగా ఖాళీ అవుతుంది. ఎమ్మెల్సీ స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడిపోతానని బొత్సకు వెన్నులో వణుకు పుడుతుంది. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం. ప్రజాభీష్టం మేరకే కూటమి ప్రభుత్వం పని చేస్తుంది.

# 20 ఏ సిటీ బస్ పునప్రారంభానికి విజ్ఞప్తి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో 1983 నుండి వున్న 20 ఏ సిటీ బస్ హెచ్ బి.కాలనీ నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ వరకు నడిచేది. గత కొన్ని ఎళ్లు గా నిలిచి పోయింది. ఏం తో డిమాండ్ ఉన్న బస్ ను ఆపివేశారు. హేచ్ బి కాలనీ నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ కు బస్ లేనుందు న ఆటోల మీద ఆధారప డీ ఎక్కువ మొత్తం చెల్లీచాలిసి వస్తోంది. వెంటనే పున ప్రారంబాంచాలి, అందు కు ఆదేశాలు ఆర్టీసీ అధికారులకు ఇవ్వాలని సోమవారం ఉదయం హెచ్. బి.కాలనీ వాసి, సామాజిక కార్యకర్త నరవ ప్రకాశ రావు ఎం ఎల్ ఎ పి. విష్ణుకుమార్ రాజు ను సీతమ్మ ధార లో గల క్యాంప్ కార్యాలయంలో సోమవారం కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాటలాడి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నరవ ప్రకాశ రావు విష్ణుకుమార్ రాజుకి కృత్ఞతలు తెలిపారు.

# పేద విద్యార్థుల టీచర్ ఇక లేరు

## తుది శ్వాస విడిచిన శాంతినికేతన్ వ్యవస్థాపకులు ఉపాధ్యాయులు తుషారాణి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆమె పేద విద్యార్థుల పాలిట ఓ సరస్వతి దేవి. పేద విద్యార్థులకు మంచి విద్య అందించాలని తపనతో జీవితాన్ని గడిపారు. ఆ కోణంలో వేలాదిమంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారు. ఆమె ఇప్పుడు భౌతికంగా లేరన్న మాట ఎన్నో కుటుంబాలు నిషాధాన్ని నింపింది. ఆమె శాంతి నికేతన్ వ్యవస్థాపకులు తుషారాణి.

గోపాలపట్నం వేపగుంట ఎన్ఏడి జంక్షన్ ఎల్లపు వాని పాలెం పరిసర ప్రాంత విద్యార్థులకు శాంతినికేతన్ అంటే తెలియని వారులేరు. దాదాపు 5 దశాబ్దాల క్రితం ఎల్లాపు వాని పాలెం లో నివాసం వుండే రైల్వే ఉద్యోగి కుమార్తె తుషారాణి తమ గ్రామంలో పిల్లలకు చదువు అందించే క్రమంలో ట్యూషన్ మొదలుపెట్టారు. ఆ రోజుల్లో మంచి విద్య గగనం అన్న పరిస్థితుల్లో రోజు సాయంత్రం ఉదయం ట్యూషన్ చెప్పేవారు అప్పుడు ఆమె జీవిత భాగ స్వామి బాబురావు కూడా సహకరించారు అలా శాంతినికేతన్ పేరిట చిన్నగా స్కూల్ ప్రారంభించారు. ఆపై ఎల్లపు వాని పాలెం.. వేపగుంట బాజీ జంక్షన్ ప్రాంతాల్లో స్కూలు విభాగాలను ఏర్పాటు చేశారు నామమాత్రపు ఫీజులతో వందలాది మంది విద్యార్థులకు శాంతినికేతన్ ద్వారా విద్యను అందించారు. కేవలం విద్యతో పాటు క్రమశిక్షణ నైతిక విలువలు ఆధ్యాత్మిక చింతన అందించడం ఆమె ప్రత్యేకత. నామ మాత్రపు ఫీజ్ కూడా చెల్లించలేని పరిస్థితి వుంటే అది కూడా మినహాయింపు ఇచ్చారని కరాస కు చెందిన లలిత అనే తల్లి చెబుతున్నారు.

ముఖ్యంగా బాజీ జంక్షన్ ..లక్ష్మీ నగర్... పాత గోపాలపట్నం బుచ్చిరాజుపాలెం ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య అందించడంలో తుషా రాణీ.. బాబు రావు దంపతులు విశేషమైన సేవలందించారు. ఈ దశలో గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న తుషా రాణి ఈరోజు ఉదయం లోకాన్ని వీడారు. ఆమె మృతిపై పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల ఉపాధ్యాయురాలుగా పేరుందిన తుషారాణి భౌతికంగా దూరం కావడం బాధాకర మని అంటున్నారు. తుషారాణి కి మేఘన అనే కుమార్తె వున్నారు. ఆమె ఏంజెల్స్ ప్లే స్కూల్ వ్యవస్థాపకురాలు.. తుషా రాణి మృతి పై ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ సభ్యులు ఆర్.రామచంద్ర రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖ నగరం అభివృద్ధి చెందని రోజుల్లో పేద విద్యార్థులకు శాంతినికేతన్ ద్వారా ఉత్తమ విద్య అందించిన తుషారాణి సేవలు ఈ నగరం గుర్తుంచుకుంటుందని అన్నారు.

# ఉపాధ్యాయ సంఘాల సూచనలు పరిగణలోకి తీసుకోవాలి



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** పాఠశాల విద్య పని సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల సూచనలను పరిగణలోకి తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య మండల, జిల్లా నాయకులు ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక మండల విద్యాశాఖ అధికారి ప్రసాద్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఓ 117, 128 ఆధారంగా పనిసర్దుబాటు చేయడం సరికాదని, పని సర్దుబాటు ప్రక్రియకు తాము తెలిపే అంశాలు పరిగణనలోకి తీసుకోవాల్సిందిగా కోరారు. అందులో ముఖ్యమైనవి జిఓ 117 మరియు 128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జిఓ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలని, సీనియర్కు విల్లింగ్ అవకాశం కల్పించాలని, సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్ నంబర్ లేదా ర్యాంక్ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. దీన్ని మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలని, పని సర్దుబాటు చేయనప్పుడు ఉపాధ్యాయని స్వంత మేనేజ్మెంట్లో గల ఖాళీలలో భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్మెంట్లలో నియమించాలన్నారు. 70% పైబడి అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను, 2025 ఏప్రిల్ 30లోపు పదవీ విరమణ చేయు ఉపాధ్యాయులను వారి పోస్టులను పని సర్దుబాటు నుండి మినహాయించాలని, ప్రైమరీ స్కూల్ హెడ్మాష్టర్ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలన్నారు. 6 నుండి 10వ తరగతులు 10 సెక్షన్లు దాటిన సందర్భంలో 2వ హిందీ, 2వ పిఎస్ పోస్టులను కేటాయించాలని, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జిఓ 60 మేరకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కేటాయించాలన్నారు. అవసరాన్ని బట్టి మాత్రమే మిగులు నిర్ణయించాలని, ప్రాధాన్యత కేటగిరీ క్రింద బదిలీ పొందిన వారికి మినహాయింపు నివ్వాలన్నారు. ఇటువంటి పలు అంశాలను పరిగణనలోకి తీసుకుని చర్చించే నిమిత్తం ఉపాధ్యాయ సంఘాలతో భౌతిక సమావేశం నిర్వహించిన తర్వాతనే పనిసర్దుబాటు చేయాలని కోరారు. లేకుంటే పనిసర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఫ్యాటో మండల మరియు జిల్లా నాయకులు గిడ్డి వరలక్ష్మి, భౌడు గంగరాజు, కుడుముల వెంకటరమణ, గెమ్మెలి మోహన్ రావు, లోచలి చిట్టి నాయుడు, పురసకారి రమణమూర్తి నాయుడు, గెమ్మెలి కామేశ్వర రావు, గడుతూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించిన జిల్లా పోలీసులు






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.కోటవురట్ల మండలం, చినబొడ్డేపల్లి గ్రామ సమీపంలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న వారిపై కోటవురట్ల ఎస్సై రమణయ్య వారి సిబ్బందితో రైడ్ చేసి, 7 గురు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.65,500నగదు మరియు పేక ముక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనకాపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దిబ్బపాలెం గ్రామ సమీపంలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు రైడ్ చేసి, 5 గురు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.5,200- నగదు మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.సబ్బవరం మండలం, మొగలిపురం గ్రామ సమీపంలో బహిరంగ ప్రదేశంలో కోడి పందాలు వారిపై పోలీసులు రైడ్ చేసి, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, రూ.500/- నగదు మరియు మూడు పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు.

బహిరంగప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 57 కేసులు నమోదు చేశారు.హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 399 కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 27 మందిపై కేసులు నమోదు చేశారు.ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 603 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా .1,45,900 రూపాయలు విధించారు.జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 7 కేసులు నమోదు చేసి, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని, 5 లీటర్ల మద్యం ను స్వాధీనం చేసుకుని, 3,330 లీటర్ల బెల్లం పులుపును పోలీసులు ధ్వంసం చేశారు.

జిల్లా ఎస్పీ ఎం.దీపిక పోలీసు అధికారులు అసాంఘిక కార్యకలాపాల ను నియంత్రించాలని, ఫిర్యాదు దారులకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, సైబర్ క్రైమ్స్ గూర్చి మరియు నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక, ఐపిఎస్ గారి ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

అల్లుసునీత, అల్లువిష్ణుమూర్తి ముద్దుల చిన్నారితో సురక్షితంగా ఉన్నారు గత జూన్ నెలలో 18 న బిడ్డను రక్షించుకునేందుకు తండ్రి భుజాలపై ఆక్సిజన్ సిలెండర్ మోసుకువెళ్లిన ఘటన సోషల్ మీడియా లో హులచల్.. చేసిన ఘటనలో బిడ్డను కాపాడి సురక్షితంగా 56 రోజుల తర్వాత తల్లి తండ్రికి అప్పగించిన కేజీహెచ్ సిబ్బంది. **విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):**






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.